దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States


Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 133 | ది.30-7-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 29 (వార్తాప్రభ) :** విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే భారాస సభ్యులు అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "జగదీశ్‌రెడ్డి ఆవేదన చూస్తుంటే చర్లపల్లి జైలులో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్‌ప్లాంట్‌పై న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే భారాస సభ్యుల నిజాయతీ బయటకు వస్తుంది. న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే. విద్యుత్ కమిషన్ ఎదుట కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదు? విచారణ కమిషన్ కొత్త ఛైర్మన్‌ను సాయంత్రం నియమిస్తాం. విద్యుత్ కోతలు ఉండకూడదని గతంలోనే రాజశేఖర్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే హైదరాబాద్‌కు ఆదాయం పెరిగింది. విద్యుత్ వినియోగం ప్రాతిపదికనే విద్యుత్ విభజన జరిగేలా జైపాల్‌రెడ్డి చేశారు. విభజన చట్టంలో లేని స్పీకింగ్ ఆర్డర్‌ను విద్యుత్ విషయంలో జైపాల్‌రెడ్డి ఇప్పించారు. జైపాల్‌రెడ్డి కృషి వల్ల వినియోగం ఆధారంగా తెలంగాణకు 54 శాతం వచ్చేలా విద్యుత్ విభజన జరిగింది. విభజన చట్టంలో తెలంగాణకు 36 శాతం, ఏపీకి 64 శాతం విద్యుత్ వచ్చేలా ఉంది. తెలంగాణను చీకట్ల నుంచి కాపాడింది జైపాల్‌రెడ్డి. సోనియా గాంధీ దయ, జైపాల్‌రెడ్డి కృషి వల్ల రాష్ట్రం విద్యుత్ సమస్య నుంచి గట్టెక్కింది. విద్యుత్‌పై విచారణ కొనసాగించాలని సుప్రీంకోర్టు కూడా చెప్పింది. భారాస హయాంలో బీహెచ్‌ఎల్ నుంచి సివిల్ వర్క్స్ వరకు అన్నీ వాళ్ల బినామీలకే ఇచ్చారు. రూ.వేల కోట్ల విలువైన పనుల్లో అవినీతి జరిగింది. విచారణలో వీళ్ల అవినీతి బయటకు వస్తుందనే అడ్డుకుంటున్నారు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు

## త్వరలో రాజముద్రతో పాసుపుస్తకాలు



**అమరావతి,జూలై 29 (వార్తాప్రభ) :** రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్లపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**త్వరలో రాజముద్రతో పాసు పుస్తకాలు..** త్వరలో రాజముద్రతో భూయజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ప్రజల పాసు పుస్తకాలపై మాజీ సీఎం జగన్ తన బొమ్మల కోసం రూ.15 కోట్లు ఖర్చుచేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు, ప్రజల కోరిక మేరకు రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజముద్రతో ఉన్న పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అధికారులు చూపించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు. రీ సర్వే పేరుతో పొలాల సర్వేకి వైసీపీ ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు ఉండాలన్న నాటి సీఎం జగన్ కోరిక తీర్చుకునేందుకు రూ.650 కోట్లు ఖర్చు చేశారు.

**జగన్ బొమ్మల వల్ల రూ.700 కోట్ల వృథా..!!** కేంద్రం చెప్పిన రీ సర్వేలో ఎక్కడా రాళ్లు పాతమని చెప్పకపోయినా తన బొమ్మల కోసం జగన్ గ్రానైట్ రాళ్లు సిద్ధం చేశారు. మాజీ సీఎం బొమ్మ ఉన్న 77 లక్షల గ్రానైట్ రాళ్లను ఏం చేయాలనే విషయంపై ప్రభుత్వ కసరత్తు చేస్తోంది. ఆ రాళ్లపై బొమ్మలు చెరపడానికి మరో రూ.15 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తాత్కాలిక అంచనా వేశారు. జగన్ బొమ్మల పిచ్చి వల్ల మొత్తంగా రూ.700 కోట్ల వరకు ప్రజా సొమ్ము వృథా అవుతుందని గుర్తించారు. ఆ గ్రానైట్ రాళ్లను ఎలా ఉపయోగించుకోవచ్చు.. వాటితో ఏం చేయాలో చూడమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

**రూట్ మ్యాప్ సిద్ధం..!!** జిల్లాల వారీగా ఏ మేరకు భూములు అక్రమంగా అన్యాక్రాంతం అయ్యాయో లెక్కలు తీయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియా, సిసిఎల్ఎ ఆయా జిల్లాల్లో పర్యటించి సమాచార సేకరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 22ఏ నుంచి ఫ్రీహోల్డ్ అయిన భూమిని రిజిస్ట్రేషన్ల దగ్గర మరోసారి పరిశీలించి వాటిలో నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారో తేల్చాలని సీఎం ఆదేశించారు. రెవెన్యూ శాఖలో జరిగిన అక్రమాలు, ప్రభుత్వం తీసుకునే చర్యలపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు.

**భూ సమస్యలపైనే అధిక ఫిర్యాదులు..** "రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో భూములను అడ్డుపెట్టుకొని దోపిడీ చేశారు. జగన్ ప్రభుత్వ అక్రమాలపై ఈ రోజు సీఎం చంద్రబాబు నేతృత్వంలో సుదీర్ఘంగా సమీక్షించాం. మదనపల్లి ఫైళ్లు ఎంత దారుణంగా ఉన్నాయో చూశాం. వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ నాయకుల చేతుల్లో అధికారులు కీలుబొమ్మలుగా ఉన్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యంతో రెవెన్యూ కార్యాలయాలకు భద్రత లేకుండా పోయింది. ఈ విషయంపై ప్రభుత్వ కార్యదర్శి అక్కడికి వెళ్లి మరీ అధ్యాయనం చేశారు. మదనపల్లికి అధికారులు వెళ్లినప్పుడు ప్రజలు భారీగా తరలి వచ్చి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఉన్న ఆర్డీవో, అంతకు ముందు ఉన్న ఆర్డీవోతోపాటు గౌతమ్‌ను కూడా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్ని ఎకరాల భూమిని 22ఏ లో పెట్టారు ఎన్ని తొలగించారు... దాని ద్వారా ఎవరికి లబ్ధి కలిగింది ఆ లెక్కలను కూడా తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ పైనా పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని నిర్ణయం తీసుకున్నాం" అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.

**పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు..?..** "గతంలో ఏపీలో కూడా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ఉండేది దాన్ని అధ్యయనం చేసి గుజరాత్‌లో యాక్ట్ తీసుకువచ్చారు... ఇప్పుడు మేము అధ్యయనం చేసి ఆ చట్టాన్ని ప్రజలకు మేలు చేసేలా నిర్ణయిస్తాం. ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టిన భూముల వివరాలను వెంటనే అందించాలని సీఎం ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సెంట్రల్ ప్రోగ్రాంను అడ్డం పెట్టుకొని తన పేరుతో వాటిని రాయించుకున్నారు. ఆయన పేరుతో ఉన్న సర్వే రాళ్లను ఎలా ఉపయోగించాలో పరిశీలిస్తాం. 78 లక్షల రాళ్లపై మాజీ సీఎం పేర్లు తీయాలంటే రూ.15కోట్లు ఖర్చవుతుంది.

## రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ 2029 కల్లా గృహాలు

- వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాల లక్ష్యం
- కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి వర్గాలకు, జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్ల నిర్మాణం
- ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని నిర్ణయం
- రాష్ట్ర గృహ నిర్మాణ & సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి,జూలై 29 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు అందరికీ 2029 కల్లా శాశ్వత గృహ వసతిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గృహ నిర్మాణ శాఖ అధికారులతో నేడు సమీక్ష జరిగిందని, ఈ సమీక్షలో రాష్ట్రంలోని గృహ నిర్మాణ స్థితిగతులపై సుదీరంగా చర్చించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా పలు నిర్ణయాలు తీసుకోవడంతో పాటు లక్ష్యాలను కూడా నిర్ధేశించడం జరిగిందన్నారు. రానున్న వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాలు పూర్తిచేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించడం జరిగిందన్నారు. హైదరాబాదులోని సంజీవరెడ్డి నగర్, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాల్లో కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి వర్గాలకు, జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్లను నిర్మించాలని ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా త్వర లోనే సర్వే నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారుల విషయంలో పక్షపాత పూరితంగా వ్యవహరించి పూర్తి అయిన ఇళ్లకు కూడా చెల్లి ంపులు చేయలేదన్నారు. ఇటు వంటి బాధిత లబ్ధిదారులకు వెంటనే చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణ శాఖకు అప్పగించే అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి, మౌలిక సదుపాయాలను కల్పించ లేదని, అటు వంటి లేవుట్లలో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. 2014-19, 2019-24 మధ్య పోల్చితే గృహనిర్మాణ పథకంలో గత ప్రభుత్వ హయాంలో 9 నుండి 10 వేల కోట్ల వరకూ పేదలకు అన్యాయం జరిగిందని, పేదల ప్రభుత్వం అని చెప్పుకున్న వైసిపి ప్రభుత్వం ఆర్థిక లాభాన్ని పేదవారికి అందకుండా చేసిందన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, బిసి అని చెప్పుకునే గత ముఖ్యమంత్రి వారికి కూడా ఎలాంటి అదనపు లబ్దిలేకుండా చేశారన్నారు. 2014-19 మధ్య కాలంలో యూనిట్ ఖరీదు రెండున్నర లక్షలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.50 లక్షల నుండి రూ.1.00 లక్షల వరకూ లబ్ధిచేకూర్చడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో రూ.4.00 లక్షల యూనిట్ కాస్టుతో ఇళ్లను వచ్చే ఏడాది మార్చి నుండి మంజూరు చేయడం జరుగుతుందని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారిని గుర్తించి లబ్ధిచేకూర్చేందుకు త్వరలోనే సర్వే కూడా చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ పి.ఎం.ఏ.వై. పథకం ఆసరాతో చేపట్టిన గృహాల్లో ఇంకా 8 లక్షల గృహాలు ప్రగతిలో ఉన్నాయని, వాటి కూడా తమ ప్రభుత్వం పూర్తిచేయనున్నట్లు మంత్రి తెలిపారు. పిఎంఏవై 2.0 ప్రకారం కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కోర్టు కేసుల్లో ఉండి ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం లేని చోట, సంబందిత లబ్దిదారులకు ఇళ్లు ఇచ్చే అవకాశం కొత్త పథకంలో ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

## సభకు రానప్పుడు కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు?: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్,జూలై 29 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సీఎంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శలు సరికాదన్నారు. గత ప్రభుత్వ తప్పులు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. భారాస ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు అదనపు విద్యుత్‌ను యూపీఏ ప్రభుత్వం కేటాయించింది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్ర అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారు. కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలని కోరుతున్నాం. కేసీఆర్ సభకు ఎందుకు రావట్లేదని అడిగితే.. కేసీఆర్‌తో మాట్లాడే స్థాయి మాది కాదన్నారు.

## ట్రాక్టర్, ద్విచక్ర వాహనాలపై వరద బారిన పడిన లంకగ్రామాలలో పర్యటించిన కలెక్టర్ నాగరాణి



**నరసాపురం,జూలై 29 (వార్తాప్రభ) :** పశ్చిమగోదావరి జిల్లాలో గోదావరి వరద ఉధృతికి ముంపుకు గురైన లంక గ్రామాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించారు. ఆచంట మండలం అయోధ్య లంక, మర్రిమూల గ్రామానికి పడవపై చేరుకున్న పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ స్థానిక పరిస్థితులను తెలుసుకున్నారు. నీట మునిగిన లంక గ్రామాలకు ద్విచక్ర వాహనం, ట్రాక్టర్ మీద ప్రయాణిస్తూ లంక గ్రామ వాసులకు భరోసానందించారు. ఎస్సీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో కలయ తిరుగుతూ ప్రతి కుటుంబం యొక్క యోగక్షేమాలను కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆరా తీశారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆగస్టు 2 న పదోన్నతి పొందిన 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం సమావేశం



**హైదరాబాద్,జూలై 29 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఇటీవల పదోన్నతి పొందిన దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆగస్టు 2వ తేదీన సమావేశం కానున్నారు. ఆగస్టు రెండవ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఈ సమావేశ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం సంబంధిత ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిజిపి జితేందర్, ఎస్సీ డెవలప్మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత పెద్ద సంఖ్యలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని, ఈ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరితో ము ఖ్యమంత్రి నేరుగా మాట్లాడేందుకు ఆగస్టు రెండవ తేదీన ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎల్బీ స్టేడియంలో దాదాపు 30 వేల మందికి రైన్ ప్రూఫ్ టెంటు సౌకర్యం కల్పించాలని, వివిధ జిల్లాల నుంచి వచ్చే ఉపాధ్యాయులకు తగు పార్కింగ్ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో కావలసిన మంచినీరు పారిశుధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్‌కు సర్వసన్నద్ధం కావాలి

- ఇంటింటికీ కరపత్రాల్ని పంపిణీ చేయాలి
- ప్రజల్లో అవగాహన కల్పించాలి
- ప్రజల్లో మానసిక సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి
- ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్



**అమరావతి,జూలై 29 (వార్తాప్రభ) :** నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ల స్క్రీనింగ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు15 నుండి ప్రారంభించనున్నందున అందుకు సర్వసన్నద్ధం కావాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ స్పష్టం చేశారు. మంగళగిరి ఎపిఐఐసి టవర్స్‌లోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయం నుండి సోమవారం ఆయన అసంక్రమిక వ్యాధుల నివారణ మరియు నియంత్రణ జాతీయ కార్యక్రమం అమలు తీరును సమీక్షించారు. క్యాన్సర్ కేర్‌పై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. తొలి దశలో క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా వారి ప్రాణాల్ని కాపాడగలిగామన్న సంతృప్తి మిగులుతుందన్నారు. 21 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో కీమో థెరపీని అందుబాటులోకి తీసుకురావాలని, డే కేర్ సెంటర్లను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ విజయవంతమయ్యేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని, అందుకోసం పెద్ద ఎత్తున వివిధ రూపాల్లో ప్రచారాన్ని చేపట్టాలని ఆదేశించారు. ఇంటింటికీ కరపత్రాల్ని పంచడంతో పాటు పోస్టర్లు, బ్యానర్లు సిద్ధం చేయాలన్నారు. ప్రచారాన్ని చేపట్టేందుకు సమాచార పౌర సంబంధాల శాఖ, అలాగే ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారాన్ని తీసుకోవాలని అధికారులకు కమీషనర్ సూచించారు. జన సమ్మర్ధ ప్రదేశాల్లో పోస్టర్లు, హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రచారం కోసం ఆర్టీసీ, రవాణా, మునిసిపల్ శాఖల సహకారాన్ని తీసుకోవాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ నాణ్యతా ప్రమాణాల్ని తెలుసుకునేందుకు గాను థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ యాప్ ను తయారుచేయాలన్నారు. ఎంత మందికి స్క్రీనింగ్ చేశారు, అందులో అనుమానిత కేసులెన్ని, ధ్రువీకరించిన కేసులెన్ని అన్న సమాచారాన్ని బట్టి ఎంతమందికి చికిత్స చేయగలమనేది తేలుతుందన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ గురించి మెడికల్ ఆఫీసర్లు, సిహెచ్వోలు, ఎఎన్ఎంలు, ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ల కింద స్పెషలిస్ట్ డాక్టర్లకూ ఇప్పటికే శిక్షణ ఇచ్చామని అధికారులు కమీషనర్‌కు ఈ సందర్భంగా వివరించారు. ఎన్సీడీ సర్వేలో ఆగస్టు నుండి 18 ఏళ్లు పైబడివారికి కూడా మధుమేహం, బీపీ ఉన్నదీ లేనిదీ గుర్తించాలని కమీషనర్ సూచించారు. 104 వాహనాల్లో కచ్చితంగా మధుమేహ మందులుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ సెంటర్, పీహెచ్సీ ల వారీగా బిపి, మధుమేహం ఉన్నవారి వివరాలు అందుబాటులో ఉంటే మరింత సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వీలవుతుందన్నారు. ప్రస్తుతమున్న రోగుల సంఖ్య( ప్రెజెంట్ కేస్ బర్డన్ ), అంచనా వేసిన రోగుల సంఖ్య ( ఎస్టిమేటెడ్ కేస్ బర్డెన్ ) బట్టి రెంటి మధ్యా వ్యత్యాసాన్ని తెలుసుకోవాన్నారు. తాజా గణాంకాల్ని పరిగణలోకి తీసుకోవడం ద్వారా ఎన్సీడీ సర్వేకు సరికొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని కమీషనర్ సూచించారు. ఎన్సీడీ సర్వేకు సంబంధించి ఇంకా 20 శాతం చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు.

**మానసిక సమస్యలపై మరింత శ్రద్ధ కనబర్చాలి : కమీషనర్**

నేషనల్ మెంటల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా రాష్ట్రంలో మానసిక సమస్యలతో బాధపడుతున్న వారి పట్ల మరింత శ్రద్ధను కనబరచాలని కమీషనర్ సి.హరికిరణ్ అన్నారు. రాష్ట్రంలోని సిద్దార్థ మెడకల్ కాలేజ్ విజయవాడ, మెంటల్ హాస్పిటల్ వైజాగ్ లో ఉన్న టెలీమానస్ కేంద్రాల్లో అందుతున్న సేవలపై కమీషనర్ ఈ సందర్భంగా ఆరా తీశారు. ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలందిస్తే భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. 2022లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రారంభించిన టెలీమానస్ సెంటర్లకు ఇప్పటి వరకు వివిధ మానసిక సమస్యలతో 51,528 మంది కాల్ చేశారని, 68 మందిని ఆత్మహత్యకు పాల్పడకుంగా కాపాడగలిగామని అధికారులు తెలిపారు. 24 గంటలూ టెలీమానస్ సెంటర్లు అందుబాటులో ఉంటాయని, 14416, 18008914416 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేస్తే కౌన్సెలర్లు కౌన్సెలింగ్ చేస్తారని అధికారులు తెలిపారు. మానసిక సమస్యల్ని పరిష్కరించడంలో టెలీమానస్ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఎన్సీడీ , హెచ్‌డబ్ల్యుసి రాష్ట్ర నోడలాధికారి శ్యామల, పీఓలు డాక్టర్ నర్సింగరావు, సుబ్రహ్మణ్యం, కన్సల్టెంట్లు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## అప్పులు చేయకుండా నోట్లు ముద్రించాలా?: జగదీశ్‌రెడ్డి



**హైదరాబాద్,జూలై 29 (వార్తాప్రభ) :** రైతుల పొలాల్లో మీటర్లు పెట్టడానికి కేసీఆర్ ఒప్పుకోలేదని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రం ఇచ్చే రూ.30 వేల కోట్లను కూడా వదులుకున్నట్లు తెలిపారు. విద్యుత్ మీటర్లపై సీఎం ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. మోదీ, కేసీఆర్, ఉదయ్ స్కీమ్ గురించే మాట్లాడుకున్నారని చెప్పారు. 2014కి ముందు మాత్రమే కరెంటు లైన్ల కింద ఇళ్ల నిర్మాణం జరిగింది. భారాస ప్రభుత్వంలో కరెంటు లైన్ల కింద ఇళ్ల నిర్మాణం జరగలేదు. పదేళ్ల భారాస పాలనలో స్థాపిత విద్యుత్ సామర్థ్యం పెరిగింది. 2014లో రాష్ట్రంలో వ్యక్తిగత విద్యుత్ వినియోగం 1,196 కిలో వాట్లు. 2024లోఇది 2,349 కిలో వాట్లకు చేరింది. మా ప్రభుత్వంలోనే విద్యుత్ వినియోగం పెరిగింది. రూ.90 వేల కోట్లు పెట్టి విద్యుత్ సరఫరాను బలోపేతం చేశాం. వినియోగం ఆధారంగానే విభజన సమయంలో రాష్ట్రానికి విద్యుత్‌ను కేటాయించారు. రూ.24 వేల కోట్ల అప్పుతో విద్యుత్ రంగం మా చేతికి వచ్చింది. అప్పులు చేయకుండా అభివృద్ధి ఎలా చేయాలి? అప్పులు చేయకుండా నోట్లు ముద్రించాలా? అప్పులు చేస్తున్నామని అసెంబ్లీలో కేసీఆర్ ఆనాడే చెప్పారు. ఏదో కొత్త విషయం చెప్పినట్లు ఇప్పుడు పదేపదే అప్పులు చేశారు అంటున్నారు అని జగదీశ్‌రెడ్డి తెలిపారు.

## ఇంటి అద్దె (హెచ్.ఆర్.ఏ) కొనసాగింపు ఉత్తర్వులపై ఏపీ జేఏసీ అమరావతి హర్షం

**విజయవాడ,జూలై 29 (వార్తాప్రభ) :** ఇంటి అద్దె కొనసాగింపు ఉత్తర్వులపై ఏపీ జెఎసి అమరావతి హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఏపీ జెఎసి అమరావతి సోమవారం హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియపరుస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసింది. అమరావతి రాజధాని ప్రాంతంలో పనిచేస్తున్న సెక్రటేరియట్, శాఖాధిపతి కార్యాలయాల్లో (హెచ్.ఓ.డి) పనిచేస్తున్న సిబ్బంది అందరికి ఇంటి అద్దె అలవన్సు (హెచ్.ఆర్.ఏ) క్రింద మొదటి అయిదు సంవత్సరాలు 30%, తర్వాత 24% బేసిక్ పే గరిష్టంగా 25,000లోపు ఇచ్చేలా గత పదవ పీ.ఆర్సి నుండి ఉత్తర్వులు జూన్ 2024 వరకు అమలులో ఉండేలా ఇవ్వడం జరిగింది. ఉద్యోగ సంఘాల కోరిక మేరకు తిరిగి 1.7.2024 నుండి 30.6.2025 వరకు ప్రస్తుతం ఉన్న 24% బేసిక్ పే గరిష్టంగా 25,000 లోపు ఇచ్చేలా కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటీ తరపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు తెలిపారు.

## వార్తాప్రభ - పంచాంగం

**30-7-2024 మంగళవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : దశమి సా.4.45 వరకు
నక్షత్రం : కృత్తిక ప.10.23 వరకు
వర్జ్యం : రా. 2.15 - 3.50 వరకు
దుర్ముహూర్తం : ప. 8.17 - 9.08 వరకు
రా.11.02-11.53 వరకు
రాహుకాలం : మ. 3.22 - 4.59 వరకు
మంచి సమయం : లేదు
సూర్యోదయం : 5.43కి
సూర్యాస్తమయం : 6.35కి




వార్తాప్రభ తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. ఉద్యోగులు కార్యాలయంలో పని ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈరోజు మీరు చాలా బాధ్యతలను కలిగి ఉంటారు. మీరు వాటిని సకాలంలో పూర్తి చేయాలి.

**వృషభ రాశి వారి ఫలితాలు ..**ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో పురోగతి లభిస్తుంది. మీరు అనుకున్న పనులన్నీ సకాలంలో పూర్తి చేసే అవకాశం ఉంది. రాజకీయాల్లో ఉండే వారికి శుభ ఫలితాలు వస్తాయి. మీరు ఏదైనా కొత్త పని చేయాలనుకుంటే, దానికి సమయం అనుకూలంగా ఉండదు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో మిశ్రమ ఫలితాలొస్తాయి. మీ పిల్లల నుండి కొన్ని శుభవార్తలను వింటారు. ఇది మీ మనోధైర్యాన్ని పెంచుతుంది. మీరు మునుపటి కంటే ఎక్కువ ఉత్సాహంతో పని చేస్తారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు శుభకార్యాల పట్ల ఆసక్తిని పెంచుకునే అవకాశం ఉంది. వ్యాపారులు ఈరోజు ఏ నిర్ణయం తీసుకున్నా, భవిష్యత్తులో మీ-రు ప్రయోజనం పొందుతారు. ఈరోజు మీ వ్యాపారంలో ఎవరినైనా విశ్వసించే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా కాలంగా ఎదురుచూస్తున్న పనులన్నీ పూర్తి చేస్తారు. మీ ప్రత్యర్థుల కుట్రలు విఫలమవుతాయి. మీ పనులన్నీ సకాలంలో పూర్తవుతాయి. మీ ప్రాపంచిక సుఖాల కోసం కూడా కొంత డబ్బు ఖర్చు చేయొచ్చు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటారు. మీ పిల్లలు మిమ్మల్ని గర్వపడేలా పనులను చేస్తారు. చాలా కాలంగా పెండింగులో ఉన్న పనులను ఈరోజు పూర్తి చేయొచ్చు. మీ వైవాహిక జీవితం ఆనందంగా ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మీ కష్టానికి తగిన ఫలితాలొచ్చే అవకాశం ఉంది. మీ ఆదాయం తక్కువగా ఉంటుంది. మానసికంగా, శారీరకంగా కూడా కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు ఎక్కువగా కష్టపడాల్సి ఉంటుంది. వ్యాపారులకు కష్టానికి తగిన ఫలితాలు రాకపోవచ్చు. దీంతో మీరు కొంత నిరుత్సాహ పడే అవకాశం ఉంది. మరోవైపు మీరు చేసే పనులన్నీ అంకితభావంతో చేస్తారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారిలో వ్యాపారులు అన్ని పనులను పూర్తి చేస్తారు. మరోవైపు మీ శత్రువులు బలంగా ఉంటారు. అయితే మీ తెలివితేటలతో వారిని ఓడిస్తారు. వారు మీకు ఎటువంటి హాని చేయలేరు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు ఉన్నతాధికారుల ఆశీస్సులతో కార్యాలయంలో మంచి అవకాశాలను పొందుతారు. సమాజంలో మీకు గౌరవం లభిస్తుంది. ఈరోజు రియల్ ఎస్టేట్‌కు సంబంధించి ఏదైనా వ్యవహారం నడుస్తుంటే..

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు లక్ష్మీదేవి ఆశీస్సులు పొందొచ్చు. అంతేకాదు ఆర్థిక పరంగా మంచి లాభాలను పొందుతారు. మీ ఆర్థిక పరిస్థితి బలోపేతం అవుతుంది. చాలా కాలంగా కుటుంబంలో ఏదైనా గొడవలు జరుగుతూ ఉంటే అవి ఈరోజుతో ముగిసిపోతాయి.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా రంగాల్లో మంచి ప్రయోజనాలు పొందుతారు. ఈ కారణంగా మీ చుట్టూ ఉన్న వాతావరణం కూడా ఆనందంగా ఉంటుంది. మీ వ్యాపారంలో ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే, భవిష్యత్తులో మీరు దాని నుండి మంచి ప్రయోజనాలను పొందుతారు.

# ఆర్మీ జవాన్ నాగరాజు కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తాను

● కుటుంబ సభ్యులను పరామర్శించిన వేదవ్యాస్





**పెడన,జూలై 29 (వార్తాప్రభ) :** ఇటీవల యుద్ధ ట్యాంక్ ప్రమాదంలో దుర్మరణం పాలైన ఆర్మీ జవాన్ సాదరబోయిన నాగరాజు కుటుంబాన్ని ఆదుకునేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని మాజీ శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. వాస్తవాదీన రేఖ సమీపంలో టి72 యుద్ధ ట్యాంక్ లో వెళుతున్నప్పుడు మంచు కరిగి నదికి వరదలు వచ్చినపుడు జరిగిన ప్రమాదంలో నాగరాజు మృతి చెందిన సంగతి తెలిసిందే.సోమవారం ఆయన పెడన మండలం చేవేంద్ర గ్రామంలోని ఆర్మీ జవాన్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను తల్లిదండ్రులు ధనలక్ష్మి వెంకన్న సోదరుడు శివయ్య భార్య మంగాదేవి లను పేరుపేరునా పలకరించి ఓదార్చారు. ఈ సంఘటన జరిగి నెల రోజులు కావస్తున్నా ఇప్పటికీ వారి కళ్ళనుంచి కన్నీరు రావడం చూసిన వేదవ్యాస్ చలించిపోయారు. జవాన్ భార్య మంగాదేవి ఉరివి సచివాలయంలో పనిచేస్తుంది. సోదరుడు శివయ్య ఆర్మీ లో జవాన్ గా ఉన్నారు. ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందవలసిన బెన్ఫిట్స్ విషయంలో తాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో మాట్లాడి పరిష్కారం చేస్తానని జవాన్ కుటుంబ సభ్యులకు వ్యాస్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థిక సహాయం విషయంలో ఇప్పటికీ స్పష్టత లేదని కుటుంబ సభ్యులు వేదవ్యాస్ దృష్టికి తీసుకువచ్చిన మీదట ఆయన ఈ హామీ ఇచ్చారు. అలాగే నిబంధనల ప్రకారం భూమి ఇప్పించేందుకు కూడా తన వంతు కృషి చేస్తానన్నారు. అధైర్య పడకుండా బిడ్డ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ధైర్యంగా ముందుకు వెళ్లాలని మంగాదేవిని ఓదార్చారు. దేశ సేవలో మరణించిన నాగరాజు చిత్రపటానికి వేదవ్యాస్ నివాళులు అర్పించారు.



**హైదరాబాద్ లో ఆషాడమాసం లో జరిగే బోనాల పండుగ ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శ్రీ ఎల్లమ్మ, పోచమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ మెంబర్ ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్ కుటుంబ సభ్యులు బోనాలు ఎత్తుకున్న చిత్రం**

–సనత్ నగర్,జూలై 29 (వార్తాప్రభ) :


పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్ విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు







Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


# అభినందనలు తెలిపిన శ్రీ శ్రీ అధినేతలు



**విస్సన్నపేట,జూలై 29 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీశ్రీ కళాశాలలో ఇంటర్న్ స్టంప్ కంపెనీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు శ్రీ శ్రీ అధినేతలు వెంకట్ ,ఆర్పీ రాజేశ్వరరెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్న్ స్టంపు కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ పైతాన్ మరియు ఎక్సెల్ కోర్సులలో శిక్షణ అందించామని విద్యార్థుల నైపుణ్యత ప్రాధాన్యతల అనుసారం సర్టిఫికేషన్ ప్రోగ్రాం సక్సెస్ అయిందని వారికి సర్టిఫికెట్లు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సాయి గుప్తా, స్కిల్ ఆఫీసర్ వినయ్ రిలేషన్షిప్ ఆఫీసర్ సుభాని అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ శ్రీభరత్ పుట్టినరోజు వేడుకలు..



**కాకినాడ,జూలై 29 (వార్తాప్రభ) :** గీతా విద్యాసంస్థల చైర్మన్,విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు నందమూరి బాలకృష్ణ అల్లుడు మతుకుమిల్లి శ్రీ భరత్ పుట్టిన రోజు వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పు మురళీకృష్ణ ఆధ్వర్యంలో పలు దేవాలయాల్లో పూజలు చేయించి కార్యకర్తలకు పేదలకు లడ్డూలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పు మురళీకృష్ణ ఏర్పర్చిన భోజనాలను నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ద్వారా ఏర్పరిచిన అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 783 వ రోజు శ్రీభరత్ జన్మదిన సందర్భంగా పేదలకు పంపిణీ జరిగింది.ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ శ్రీభరత్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు చేసుకుని పేదలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు, ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్, మండపాక నాగబాబు, టిడిపి కార్యకర్తలు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపదలో మేమున్నాం అంటూ భరోసా ఇస్తున్న బిజెఆర్ యూత్



**విసన్నపేట,జూలై 29 (వార్తాప్రభ) :** స్థానిక దళితవాడకు చెందిన ట్రక్టర్ కార్మికుడు మేసుపాం సుధాకర్ ( 35) శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మృతిచెందగా పేదరికంలో ఉన్న ఆయన కుటుంబానికి ఆసరాగా విసన్నపేట బాబు జగజీవన్ రావు( బి జె ఆర్) యూత్ అండగా 15500 ఆర్థిక సాయాన్ని వితరణగా అందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ట్రక్టర్ కార్మికునిగా జీవనం సాగిస్తున్న సుధాకర్ మరణం తన కుటుంబానికి తీరని లోటు అని రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాన్ని పలువురు దాతలు ఆదుకోవాల్సిందిగా బాబు జగజ్జీవన్ రావు యూత్ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. భవిష్యత్తులో పేద కుటుంబాలకు వెన్నంటి ఉంటూ వెన్నుదన్నుగా ముందుకు వెళతామని మీడియా సమావేశంలో చెప్పారు.

# కృష్ణాజిల్లా చిరంజీవి యువతకి నూతన కమిటీలు...



**విజయవాడ,జూలై 29 (వార్తాప్రభ) :** జాతీయస్థాయిలో అభిమానలను ఏకతాటి మీదకు తీసుకువచ్చి క్రమశిక్షణతో సేవా కార్యక్రమాలు నిర్వహించి దేశంలోనే అగ్రగామి అభిమాన సంఘ గా నిలిచిన చిరంజీవి యువత కి నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని సంకల్పిస్తున్నారు...చిరంజీవి అభిమానులు అందరూ కలిసి నాలుగు దశాబ్దాల క్రితం కొణిదల నాగేంద్ర బాబు గౌరవ అధ్యక్షులుగా , రవణం స్వామి నాయుడు జాతీయ అధ్యక్షులుగా ఏర్పాటు చేసిన చిరంజీవి యువత నేడు కృష్ణాజిల్లాలో గ్రామ గ్రామాన సేవా కార్యక్రమాల్లో అగ్రగామిగా నిలిచి అందరి మనల్ని పొందుతున్నారు.. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి విజయంలో చిరంజీవి యువత పాత్ర అమోఘం.. ఎన్నికల అనంతరం రాష్ట్ర రాజధాని అమరావతి కేంద్రంగా కీలకమైన కృష్ణాజిల్లా కి జిల్లా అధ్యక్షు బాధ్యతలు నూతన వ్యక్తులకు అవకాశం కల్పించాలి అని చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణము స్వామి నాయుడు అభిమాన సంఘాల గౌరవ అధ్యక్షులు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు నిర్ణయించినట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో కృష్ణాజిల్లా బాధ్యతలు స్వీకరించడం కోసం చాలామంది పోటీ పడుతున్నారు... గతంలో పశ్చిమ కృష్ణ, తూర్పు కృష్ణ గా ఉన్న అభిమాన సంఘాలని ఉమ్మడి కృష్ణ జిల్లా గానే నూతన అధ్యక్షులు నియమించడానికి సీనియర్ అభిమానులైన లకనం శ్యాం ప్రసాద్ , సోడిశెట్టి కృష్ణ ప్రసాద్, ఇల్లూరి సుగుణ బాబులకు బాధ్యతలు అప్పజెప్పినట్లుగా తెలియ వస్తుంది.. ఉమ్మడి జిల్లా స్థాయిలో గతంలో చిరంజీవి అభిమానులుగా పనిచేసిన వ్యక్తుల యొక్క సమాచారాన్ని , కొత్తవారిని అవకాశం కల్పించడం కోసం యువతని ప్రోత్సహించడం కోసం మరో సమాచారాన్ని చిరంజీవి యువత కేంద్ర కార్యాలయానికి పంపించినట్లుగా తెలియవస్తుంది.. బిజెపికి ఆర్ఎస్ఎస్ ఏ విధంగా పనిచేస్తుందో , జనసేనకు చిరంజీవి యువత ఆ విధంగా పనిచేయడం కోసం నూతన కమిటీలతో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది.. చిరంజీవి చారిటబుల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ ఉన్నది.. ఇప్పుడు నూతన రాజధాని అమరావతిలో విజయవాడలో కూడా చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంకు ని ప్రారంభించాలి అని పద్మవిభూషణ్ కొణిదల చిరంజీవి భావిస్తున్నట్టు తెలిసింది ఈ తరుణంలో కృష్ణాజిల్లా చిరంజీవి యువత కమిటీలకు ఆవశ్యకత పెరిగినది.. 2029 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీని రాష్ట్రంలోనే అత్యధిక సీట్లు గెలిచే విధంగా జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి తిరిగి 2029 సార్వత్రిక ఎన్నికల్లో విజయం దిశగా ముందుకు వెళ్ళటమే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయడమే సంకల్పంతో ఈ చిరంజీవి యువతి కమిటీలు పనిచేయటానికి నిర్ణయించినట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో కేంద్ర ద్రవ్య బడ్జెట్ 2024 పై చర్చ



**కాకినాడ,జూలై 29 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర ద్రవ్య బడ్జెట్ 2024 పై చర్చ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా.బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో కేంద్ర బడ్జెట్ పై చర్చ జరిగింది. కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సమకాలిక రాజకీయ సామాజిక విషయాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం వుందని తెలిపారు. క్యాంపస్ ఇన్చార్జి మూర్తి ఇటీవల ప్రవేశ పెట్టిన కేంద్ర ద్రవ్య బిల్లుపై చర్చలో మంచి ప్రతిభ ప్రదర్శించినందుకు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ చార్టర్ అకౌంటెంట్ కే.విజయ బాబు కేంద్ర ద్రవ్య బడ్జెట్ గురించి సమగ్ర విశ్లేషణ చేసి విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు.ఈసందర్భంగా జరిగిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను అందించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కామర్స్ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డా. నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,కామర్స్ విభాగాధిపతి డా.అలీ, అధ్యాపకులు నరసింహారావు, స్రవంతి,రమణి,గుల్షన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం





**హనుమాన్ జంక్షన్,జూలై 29 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం లో శుభధిన్ భోజన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారి -2 సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ పిల్లా అనిత రామరావు, గ్రామ అభివృద్ధి కమీటి అధ్యక్షులు గుండపనేని ఉమా వరప్రసాద్ విచ్చేశారు. గ్రామ అభివృద్ధి కమీటి అధ్యక్షులు గుండపనేని ఉమావరప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయలు రమణగోపాల్ లు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు చక్రపొంగలి, అరటిపండ్లు అందజేశారు. అతిధులు విద్యార్థులు భోజనాలు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు దింతో పాటు మెయిన్ సెంటర్ , ఆర్ పిహెచ్, కుమ్మరకాలనీ ఎంపీపీ పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లో శుభదిన్ భోజన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. గుండపనేని ఉమా వరప్రసాద్ , సర్పంచ్ పిల్లా అనితలు మాట్లాడుతూ విద్యార్థుల కు పౌష్టిక అహారాన్ని అందించేందుకు గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయలు ముందుకు రావడం సంతోషంగా ఉందని ప్రశంసించారు.. రాష్ట్ర ప్రభుత్వం , దాతలు కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని విద్యార్థులు చదువుల్లో రాణించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల ప్రాంతంలో అనేకమంది దాతల జన్మదినాలు, పెళ్లిరోజు లు, వారి బిడ్డల జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వీట్స్ , పండ్లు అహారం అందించాలి అనుకుంటే ముందుగా ఈ వెబ్సైట్లో ఆ తేదీని రిజర్వు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ కు అదనముగా దాతలు ఇచ్చు ఆహార పదార్థములను PM-POSHAN వెబ్సైట్లో రిజిస్టర్ చేసి ఆయా తేదీలలో MDM తో కలిపి వడ్డించవలసిందిగా కోరడమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమీటి అధ్యక్షుడు, సర్పంచ్ పిల్లా అనిత రామారావు, ఉప సర్పంచ్ లంక అజయ్ కుమార్, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర పేరేంట్స్ కమీటి సభ్యులు అలుగుల దేవా , బుగ్గ శివ, గోళ్ల విష్ణు, ప్రధానోపాధ్యాయరాలు నిర్మల, ఉపాధ్యాయుడు ఆళ్ల గోపాలకృష్ణ ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయలు ఉషారాణి, మోహన్ రావు, భగిరధ , పలువురు ఉపాధ్యాయలు, అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మరణానంతరం దేహాన్ని దానంచేసిన మారుబోయిన కోటేశ్వరరావు దంపతులు



**హనుమాన్ జంక్షన్, జూలై 29 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మానవత రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, సూర్య నాగమణి దంపతులు మ-రణానంతరం ఏలూరు మెడికల్ కాలేజీ కి దేహాన్ని దానం చేస్తూ తయారు చేసిన ధ్రువపత్రాలను అనాటమీ హెచ్ ఓ ప్రొఫిసర్ జి శ్యామలకు అందజేశారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లో ఉన్న మానవత కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి పచ్చిమ గోదావరి జిల్లాల సెంట్రల్ కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, పచ్చిమ గోదావరి జిల్లా మానవత సెక్రెటరీ పి డి రత్నకరారావు, మానవత ఏలూరు జిల్లా సభ్యులు, హనుమాన్ జంక్షన్ మానవత సభ్యులతో పాటు మారుబోయిన కోటేశ్వరరావు, సూర్య నాగమణి దంపతుల కుమార్తె లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్ పి టి సి సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ కోటేశ్వరరావు మాస్టర్ హనుమాన్ జంక్షన్ కు ఒక వరం అని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఆయన చేస్తున్న సేవలు అమూల్యం అని అన్నారు. శరీర దానం విలువ కట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్రమానికి మానవత అధ్యక్షులు జయరామ చంద్రరావు, ఘంటా ఇందిరా దేవి, పాబోలు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి

■ శాసనసభ్యులు గాంధీ



**శేరిలింగంపల్లి,జూలై 29 (వార్తాప్రభ):** మియాపూర్ డివిజన్ పరిధిలోని గాలయ్య గౌడ్ వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగ సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 60,000/- అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కు ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**- శాసనసభ్యులు అరికపూడి గాంధీ**





**శేరిలింగంపల్లి,జూలై 29 (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్ పేట్ గ్రామం లో బోనాల ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల హొబోనాలుహొనిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారు అంగరంగా వైభవంగ పండుగల జరుపుకునేల కృషి చేస్తున్నారు అని,ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించమని, బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లను చేశామని,బోనాల పండుగ మంచి ప్రశాంత వాతావరణంలో జరిగేవిదంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్,విక్రమ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు దేవాలయాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నేత కే.యం. ప్రతాప్

**కుత్బుల్లాపూర్ జూలై 29 (వార్తాప్రభ) :** ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలలో అమ్మవారి ఆలయ కమిటీ వారు ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాలకు, వారి ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథి గా విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ...అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిగే రమేష్ ముదిరాజ్,హరిబాబు, బూడిద కార్తీక్ గౌడ్, షేక్ బాబుమియా, శంకర్,నర్సింగ్ రావు, పోచయ్య, మహమ్మద్ షాకీర్, షేక్ గౌస్, లింగం, బిజిలి కృష్ణ, మాద రమేష్,అచ్చిబాబు, శరభయ్య, లక్ష్మణ్,మురళి, సామల నర్సింహారెడ్డి, కవాడి చంద్రారెడ్డి, పెద్ది మల్లేషం, సామల శంకర్ రెడ్డి, జిట్టా బలవంత రెడ్డి, కవాడి జైపాల్ రెడ్డి, మాలగొని వెంకటేష్ గౌడ్, గోనె భూపాల్ రెడ్డి, భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రైతులకు మోసం

■ ఏమయ్యాయి షేర్ క్యాపిటల్ డబ్బులు? ■ వైద్య ఆసుపత్రి అంటూ డబ్బులు వసూళ్లు? ■ వైద్య ఆసుపత్రి ఎక్కడ? ■ 15, 20 ఏళ్ల నుండి వసూళ్లు?




**భద్రాద్రి కొత్తగూడెం జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రైతుల కోసం ఏర్పాటు చేసిన కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సంఘం లో రైతులకే మోసంసంఘంలో గత 15, 20 ఏళ్ల నుండి అసలు ఏమి జరుగుతుందో తెలియని రహస్యం. రైతులకు రావలసిన నిధులు, రుణాలు, ఎరువులు, విత్తనాలు ఏవి కూడా రైతులకు పూర్తిస్థాయిలో అందజేయటం లేదట. రైతు రుణాలు ఇచ్చు సమయములో రైతుల వద్ద నుండి వసూలు చేసిన షేర్ క్యాపిటల్ డబ్బులు ఏమయ్యాయి ...?షేర్ క్యాపిటల్ : రైతులకు కోపరేటివ్ బ్యాంకు ద్వారా అందించే రుణము నుండి సంస్థ షేర్ క్యాపిటల్ అంటూ కొంత డబ్బును వసూలు చేస్తారు. ఆ డబ్బు లెక్కలు ఇప్పటికినీ ఎవరికి తెలియని దుస్థితి. ఎన్నో ఏళ్ళ నుండి వసూలు చేసే ఈ మొత్తం కొన్ని లక్షలు గా ఉంది. రైతులకు దాని వినియోగం మాత్రం శూన్యం. వైద్య ఆసుపత్రి నిర్వాహన ఖర్చులు : రుణాలు అందజేసే సమయంలో హాస్పటల్ నిర్వహణ అంటూ కొంత డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలు వైద్య ఆసుపత్రి ఎక్కడ ఉన్నది రైతులకు ఎవరికి తెలియదు. ఆసుపత్రి నుండి చికిత్స చేయించుకున్న ఏ ఒక్క రైతు లేరు . ఏమీ లేకపోయినా ఇన్ని సంవత్సరాలుగా వసూలు చేసే డబ్బు ఎవరి జేబులో ఉన్నది. జిల్లాలోని కోపరేటివ్ అధికారుల పర్యవేక్షణ కరువైన నేపథ్యంలోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెక్రటరీగా విధులు నిర్వహించేవారు నోరు మెదపకూడదు అనేది ఆయన హుకుం ఆట . సెక్రటరీ నామమాత్రంగానే విధులు నిర్వహించాలి. సంతకాల వరకు మాత్రమే మీ పని అని ఆయన ముందే చెబుతారట. కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని భాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రైతులను నయవంచన చేసేవాడే వాడి పాపం పండుతోంది. తదుపరి వివరాలు మరొక సంచికలో. (వార్తా ప్రభ) విలేఖరి

# సింగరేణి సార్ సర్వోత్తముడు!!

■ కంపెనీ పాలిట కష్టోత్తముడు ■ సేవలో సకల సద్గుణ సార్వభౌముడు

■ అతడే బల రాముడు... సింగరేణికి వర రాముడు!!




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 29 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి సార్( చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ) సర్వోత్తముడు, కంపెనీ పాలిట కష్టోత్తముడు, సేవలో సకల సద్గుణ సార్వభౌముడు అని అతని అభిమానులు, కంపెనీ అధికారులు, కార్మికులు, యూనియన్ నాయకులు, సమాజ సేవకులు పై విధమైన వాక్యాలను సోషల్ మీడియా ద్వారా ప్రకటిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అతను ఒక దేశానికి ప్రధానమంత్రి కాదు, ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదు, అత్యంత ప్రజాదరణ కలిగిన సినిమా రంగానికి సంబంధించిన హీరో కానే కాదు. అయినా కూడా సోషల్ మీడియా చరిత్రలో, కోల్ బెల్ట్ ప్రాంత రికార్డులో అతని పేరు, ఫోటోలు మారుమ్రోగిపోతున్నవి. అతడే బల రాముడు... సింగరేణి వర రాముడు అని సంతోషం వ్యక్తం చేస్తూ సింగరేణి సంస్థకి సీఎండిగా పదవి చేపట్టిన అనతి కాలంలోనే కంపెనీ విశిష్టతను మరింత పెంచే విధంగా అతను చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు అభిమానులుగా మారి పుట్టినరోజు సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

# సింగరేణి సంస్థకి "మిస్టర్ పర్ఫెక్ట్" సీ అండ్ ఎండి!!

■ లక్షలాది మొక్కలు నాటి రికార్డు సృష్టించిన బాస్ ■ ఆదర్శంగా నిలిచే పనితీరుతో అభిమానుల సేవా కార్యక్రమాలు ■ అయిత శివకుమార్, 32 వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 29 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి సంస్థకి "మిస్టర్ పర్ఫెక్ట్" సీ అండ్ ఎండి బలరాం నాయక్ అని హర్షం వ్యక్తం చేశారు రామగుండం నగరపాలక సంస్థ 32వ డివిజన్ కార్పొరేటర్ అయిత శివకుమార్. ఈ మేరకు సోమవారం సింగరేణి బాస్ బలరాం నాయక్ జన్మదిన సందర్భంగా ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అలాగే నిరుపేదకి 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.....లక్షలాది మొక్కలు నాటి రికార్డు సృష్టించిన బాస్ ఆదర్శంగా నిలిచే పనితీరుతో అభిమానుల సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజ శ్రేయస్సుకు ఉపయోగకరమని అన్నారు. సేవా కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు విజయానంద్, హరి రామకృష్ణ, కిరణ్, రవీందర్, శ్రీహరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాలయాపనతో పెరుగుతున్న ప్రజా సమస్యలు!!

■ ఇచ్చిన హామీలకు కట్టుబడి రామగుండం అభివృద్ధి చేయాలి ■ సింగరేణి ప్రజల "సంజీవని" మెడికల్ కాలేజ్!! ■ పోరాటంతో సాధించిన విజయాలు కళ్ళముందు ■ 50 డివిజన్ల కోసం మంజూరు చేసిన 200 కోట్ల నిధులు ■ కోరుకంటి చందర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 29 (వార్తాప్రభ ప్రతినిధి)** కాలయాపనతో ప్రజా సమస్యలు పెరుగుతాయి తప్ప ప్రజా ఆమోదయోగ్యమైన సమస్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిష్కారం కావని రామగుండం ఎమ్మెల్యేకు డిమాండ్లతో కూడిన సూచనలు చేశారు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. ఈ మేరకు సోమవారం గోదావరిఖని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి చందర్ మాట్లాడారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి రామగుండం అభివృద్ధి చేయాలి అని డిమాండ్ చేశారు. సింగరేణి ప్రజల "సంజీవని" మెడికల్ కాలేజ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అని అభివర్ణించారు. పోరాటంతో సాధించిన విజయాలు కళ్ళముందు కదలాడుతున్నవి అని అన్నారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో, కేటీఆర్ ఆశీర్వాదంతో 200 కోట్ల రూపాయల నిధులను రామగుండం నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం కేటాయించి ఎన్నో రకాలైన అభివృద్ధి పనులు చేశామని, రాజకీయం రాజకీయంలాగే భావిస్తూ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో మాత్రం చిత్తశుద్ధితో పనిచేశామని తెలిపారు. ఇప్పటికీ కూడా ప్రజాక్షేత్రంలో నిలుస్తున్నది కేవలం ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాత్రమే అని సుస్పష్టం చేశారు రామగుండం మాజీ ఎమ్మెల్యే. మీడియా సమావేశంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చిత్తరమ్మ తల్లికి వెండి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించిన గంగుల అంజలి



**కూకట్ పల్లి/ కుత్బుల్లాపూర్,జులై 29(వార్తాప్రభ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో వాడవాడల బోనాల పండుగ మహోత్సవ సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆదివారం గాజులరామారంలోని చిత్తరమ్మ తల్లికి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఊరేగింపుగా వెళ్లి చిత్తరమ్మ అమ్మవారికి వెండి బోనం,పట్టు వస్త్రాలు,వడి బియ్యం, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా అంజలి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగని ప్రతి ఒక్కరు అమ్మని కొలిస్తే సకల సౌభాగ్యాలు నేలవుగా భావించి పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున శివసత్తుల, పోతరాజుల అవిన్యాసాలతో డప్పు చప్పులతో అంబారాలు అంటే విధంగా సంబరాలు జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్

# రోడ్డుపై పిచ్చి మొక్కలు తొలగింపు!!

■ ప్రజల ఇబ్బందికి సొంత ఖర్చులతో పరిష్కారం

■ కందుల సంధ్యారాణి, బిజెపి నేత



**పెద్దపల్లి/ రామగుండం: జులై 29 (వార్తాప్రభ ప్రతినిధి)** లింగాపూర్ గ్రామం నుండి రామగుండం వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్నటువంటి ముళ్ళపొదలు, రోడ్డుపై పిచ్చి మొక్కలు తొలగించి ప్రజల ఇబ్బందికి సొంత ఖర్చులతో పరిష్కారం చూపారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. చేసిన పనికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కితాబులు ఇవ్వడం కొస మెరుపు.

# అధికారుల అలసత్వంతో పెరుగుతున్న గని ప్రమాదాలు!!

■ ఊక దంపుడు రక్షణ ప్రకటనలతో కార్మికులకు ఒరిగేదేమీ లేదు ■ 2వ గని ప్రమాదానికి కారకులైన అధికారులను సస్పెండ్ చేయాలి ■ యాదగిరి సత్తయ్య, బి.ఎం.ఎస్. నాయకులు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 29 (వార్తాప్రభ ప్రతినిధి)** అధికారుల అలసత్వంతో సింగరేణి భూగర్భ, ఉపరితల గనులలో ప్రమాదాలు పెరుగుతున్నవి అని అన్నారు బి.ఎం.ఎస్. నాయకులు యాదగిరి సత్తయ్య. ఈ మేరకు సోమవారం 2 ఇంక్లైన్ గని పైన ఏర్పాటుచేసిన సమావేశంలో యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ...... ఊక దంపుడు రక్షణ ప్రకటనలతో ఒరిగేదేమీ లేదు అని అన్నారు. ఏసీ రూములకు పరిమితమైన అధికారులు కార్మికుల ప్రాణాలు అంటే లెక్కచేయడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ జరుగుతున్న ప్రమాదాలపై ఎందుకు విచారణ చేపట్టడం లేదని డిమాండ్ చేశారు. 2వ గని ప్రమాదానికి కారకులైన అధికారులను సస్పెండ్ చేయాలి అని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు.

# గొర్రెల కాపరుల సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సలేంద్ర రాములు యాదవ్



**పెద్దపల్లి,జూలై 29 (వార్తాప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ లోని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం కేంద్ర కార్యలయంలో రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ ల ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్దకల్వలకు చెందిన సలేంద్ర రాములు యాదవ్ ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు అట్ల సాగర్ యాదవ్ , పర్స సమ్మయ్య యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమోగిలి యాదవ్ , మల్లెత్తుల నాగరాజు యాదవ్, మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నిజాంపేట్ జూలై 29 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కార్యాలయంలో 19వ డివిజన్ బి ఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ నందిగామ మహేష్ ముదిరాజ్ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాము, కళ్యాణ్, రాకేష్, మహేష్, వారి బృందం సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## ఏపీ రాజకీయాల్లో పెను సంచలనం ఈ భేటీ ఏ దరికి?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెను సంచలనం చోటు చేసుకుంది. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తల్లి వైఎస్ విజయమ్మతో అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి భేటీ కావడం హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ లోటస్ పాండ్ లోని నివాసంలో విజయమ్మను జేసీ ప్రభాకర్ రెడ్డి కలిశారు. ఎందుకు కలిశారు? ఏం చర్చించారనే అంశాలపై స్పష్టత లేనప్పటికీ ఈ భేటీ ఏపీ రాజకీయాల్లో సంచలనానికి కారణమైంది. గతంలో జేసీ ప్రభాకర్ రెడ్డి.. వైఎస్ జగన్ ను దూషించారు. 'నీ య.. నా.. కొ..కా' అంటూ చెప్పలేని, రాయలేని భాషలో బూతులు లంకించుకున్నారు. ఆ తర్వాత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక జేసీ బ్రదర్స్ పై భారీ ఎత్తున కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా జేసీ ప్రభాకర్ రెడ్డే ఎక్కువ కేసులను ఎదుర్కొన్నారువైఎస్సార్ ఉన్నప్పుడు జేసీ బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. అనంతపురం జిల్లాలో చక్రం తిప్పారు. రాష్ట్ర విభజన తర్వాత జేసీ బ్రదర్స్ 2014లో టీడీపీలో చేరారు. తాడిపత్రి నుంచి జేసీ ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా, అనంతపురం నుంచి ఎంపీగా జేసీ దివాకర్ రెడ్డి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వీరికి బదులుగా వీరిద్దరి కుమారులు బరిలోకి దిగి ఓటమి పాలయ్యారు. ఇక ఇటీవల ఎన్నికల్లో జేసీ కుటుంబంలో ఒక్కరికే సీటు దక్కింది. తాడిపత్రి ఎమ్మెల్యేగా జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు జేసీ అస్మిత్ రెడ్డి విజయం సాధించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి మున్సిపాలిటీ చైర్మన్ గా కొనసాగుతున్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో తాడిపత్రిలో మాత్రమే టీడీపీ విజయం సాధించింది. దీంతో జేసీ ప్రభాకర్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు ఉన్నట్టుండి వైఎస్ విజయమ్మతో జేసీ ప్రభాకర్ రెడ్డి భేటీ కావడం హాట్ టాపిక్ గా మారింది. ఆయన ఎందుకు కలిశారనేది ఇంకా వెల్లడి కాలేదు. జేసీ ప్రభాకర్ రెడ్డి, విజయమ్మ సోఫాలో పక్కపక్కనే కూర్చుని మాట్లాడుకోవడం, విజయమ్మ చేతిలో సాసర్, టీ కప్పు ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అసలు ముందు ఎవరిని ఎవరు కలిశారనేది కూడా మీడియాకూ తెలియలేదు. చివరకు జేసీ ప్రభాకర్ రెడ్డే హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో విజయమ్మను కలిశారని తేలింది. సుమారు అరగంటకు పైగా జేసీ అక్కడ ఉన్నారని తెలిసింది. ఈ సందర్భంగా విజయమ్మ ఆరోగ్య పరిస్థితిని ప్రభాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు వైఎస్ జగన్, వైఎస్ షర్మిల ప్రస్తావన కూడా విజయమ్మ, జేసీ ప్రభాకర్ రెడ్డి భేటీలో చర్చకొచ్చినట్టు తెలుస్తోంది. కేవలం విజయమ్మను పరామర్శించడానికే జేసీ ఆమె ఇంటికి వెళ్లినట్టు చెబుతున్నారు. ఈ భేటీకి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని అంటున్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ బంగారు పథకంకు రూ 5 లక్షల విరాళము



**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి పై గుంటూరు కు చెందిన ఎన్ సాయి వీ మరియు కుటుంబసభ్యులు సోమవారం రూ. 5,00,000/-లను శ్రీ అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల కోసం ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వర రావుని కలిసి అందజేశారు. ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి ప్రసాదములు, శేష వస్త్రం మరియు చిత్రపటం అందజేశారు.

## శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం లో ఆషాడ సారె సమర్పణ



**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో సోమవారం ఉదయం విజయదుర్గ అమ్మవారికి , శ్రీ నాగ మల్లేశ్వరి పేరంటాల అమ్మకు మహిళా భక్తులచే గణపతి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మరియు కోటా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సామూహికముగా అమ్మవారికి ఆషాడ సారె సమర్పణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహకు పాత్రులు అయ్యారు, కోటా నాగేశ్వరరావు రోడ్డు నుంచి అమ్మవారి సారె తీసుకురావటం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహకు పాత్రులయ్యారు ఆలయం ప్రధాన అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా ఆలయంలో కొలువై ఉన్న దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నగర అందాన్ని.. ప్రజల ఆరోగ్యాన్ని పెంచేందుకు మొక్కలను మరింత పెంచండి

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ప్రకాశం బ్యారేజ్, పిసిఆర్ ఫ్లైఓవర్, ఎంజీ రోడ్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా ప్రకాశం బ్యారేజ్ దగ్గర నుండి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం, పిసిఆర్ ఫ్లైఓవర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, నగరాన్ని మరింత అందంగా ఆహ్లాదంగా మార్చేందుకు మొక్కలను నాటుత, వాల్ పెయింటింగ్లను పెంచమన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించే బ్యానర్లను వెంటనే తీసివేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. కనకదుర్గ ఫ్లైఓవర్ వాల్ పెయింటింగ్స్ వేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయమని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం వద్ద ప్రజలకు పబ్లిక్ టాయిలెట్స్ ని నిర్మించుటకు ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నగరంలో, డివైడర్లపై మొక్కలని మరింత పెంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు కల్పించాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్ కి ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర తో పాటు అడిషనల్ కమిషనర్ జనరల్ డాక్టర్ ఏ మహేష్, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, జోనల్ కమిషనర్ వన్ రమ్య కీర్తన, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 1 ఏ ఎస్ ఎన్ ప్రసాద్, డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ చీరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2 శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కొండారెడ్డి పై చోటా నాయకుల కన్ను

- విధి నిర్వహణలో బాధ్యతగా ఉంటాడు...పాడేరు గ్రామస్తులు
- రిమార్కులు లేకుండా ఎవరిని తొలగించకండి... బిజెపి నాయకుల డిమాండ్



**చేజర్ల జులై 29 (వార్తాప్రభ)** పాడేరు గ్రామానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత పది సంవత్సరాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్ గా బొగ్గల కొండారెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అతను తన విధి నిర్వహణ పట్ల ఉపాధి హామీ కూలీల పట్ల చాలా ఖచ్చితమైన వివరాలతో మస్టర్లు వేస్తూ కూలీలకు అందుబాటులో ఉంటూ అనేక రకాల వర్క్ ఐడీలు చేయిస్తూ తన పనిలో తాను ప్రతినిత్యం నిమగ్నమై ఉండేవాడని అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల అనంతరం పాడేరు పరిధిలో ఉపాధి హామీ కూలీ పనులు జరగడం లేదంటూ ఏమి అని ఫీల్డ్ అసిస్టెంట్ ని గ్రామస్తులు అడిగితే నన్ను తొలగించి వేరే వారిని వీధులలోకి తీసుకుంటారన్నారు అని గ్రామస్తులకు వివరణ ఇచ్చాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో కొందరి కన్ను అతనిపై పడింది. ఎలాగైనా అతనిని తప్పించి వారికి నచ్చిన వారిని ఫీల్డ్ అసిస్టెంట్ గా పెట్టుకొనుటకు చోటా నాయకులు ప్రయత్నిస్తున్నారంటూ ఆ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామస్తులకు వివరించడం జరిగినది. అయితే ఇది విన్న పాడేరు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీలు మరియు గ్రామస్తులు ఇది మంచి పద్ధతి కాదు ఏ రిమార్కులు లేకుండా అతను 10 సంవత్సరాల నుండి ఇక్కడ ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారని వారిని ఈ విధంగా తీసివేయాలనే ఆలోచన రావడం చాలా దారుణమని ఇటువంటివి మేము ఉపేక్షించమని గ్రామస్తులు సోమవారం మండల అభివృద్ధి అధికారి మరియు ఏపీవోకి అర్జీ పూర్వకంగా ఇచ్చారు. పది సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ కొండారెడ్డిని అలాగే కొనసాగించి పనులు చేయించాలని కోరారు. అతనిపై ఎటువంటి రిమార్కులు లేవని తెలిపారు. లేదా అతనిపై ఏమైనా రిమార్కులు ఉంటే రికార్డులు పరంగా చూపించాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయంపై చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఆ ఫీల్డ్ అసిస్టెంట్ కి తెలపడం జరిగింది. ఎటువంటి రిమార్కులు లేని వారి పట్ల చులకన భావం తగదని రిమార్కులు ఉంటే తప్ప సీనియర్లుగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ఎలా తీస్తారని అటువంటి ప్రపోజల్స్ వచ్చిన వెంటనే మాకు తెలపాలంటూ సంబంధిత అధికారులను వారు కోరారు. రిమార్కులు లేకుండా ఫీల్డ్ అసిస్టెంట్ ని తొలగించి కొత్తవారిని తీసుకుంటే మాత్రం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీ సంబంధిత అధికారులను హెచ్చరిస్తుందంటూ వారు పేర్కొన్నారు. ఈ విషయంపై కూటమి ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టీ సానుకూలంగా ఉందన్నారు.

## వైసిపి ఎంపి విజయసాయిరెడ్డిని పోక్సో చట్టం కింద అరెస్ట్ చేయాలి

- టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు



**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆదివాసీ తెగకు చెందిన మహిళ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శాంతి కి తీవ్ర అన్యాయం చేసి తప్పించుకొని తిరుగుతున్న వైసిపి రాజ్య సభ్య ఎంపి విజయసాయిరెడ్డిని రాష్ట్ర పోలీస్ శాఖ పోక్సో చట్టం కింద అరెస్ట్ చేయాలి. అలాగే వైసిపి అధినేత ఎమ్మెల్యే జగన్, వై.సి.పి పార్టీ నుండి విజయసాయిరెడ్డిని సస్పెండ్ చేయాలని టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి, మాజీ ఫ్లోర్ లీడర్ కొట్టేటి హనుమంతురావు డిమాండ్ చేశారు. స్వార్ధ రాజకీయాలే లక్ష్యంగా, ధనార్జన ధేయ్యంగా పెట్టుకుని పదవులు, అధికారం అడ్డం పెట్టుకుని విజయసాయి రెడ్డి చేసిన అన్యాయాలు, అక్రమాలు, దుష్ప్రచారాలను ఎండగట్టారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. తను చేసిన తప్పులు బయటపడకుండా పక్క దారి పట్టించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాడని మండిపడ్డారు. అందుకు రాజ్యసభను కూడా వాడుకోవటం దారుణమన్నారు. రాజ్యసభలో రాష్ట్రంలో వేల సంఖ్యలో దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగాయని, ఎపి హింసకు కేరాఫ్ మారిందని చెబుతుంటే...ఆధారాలు చూపించాలని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్ అడగటంతో తోకముడుచుకొన్నాడన్నారు. రాష్ట్రంలోనే కాదు, ఈ క్రిమినల్ మాటలు రాజ్యసభలో కూడా నమ్మలేని పరిస్థితికి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై చేసే ఆరోపణలు రాష్ట్ర ప్రజలు నమ్మటానికి సిద్దంగా లేరన్నారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్ ఆదివాసి మహిళకు అన్యాయం చేసిన ఎంపి విజయసాయిరెడ్డి పై క్రమశిక్షణ చర్యలు తీసుకుని అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరగనీ సంఘటనలు జరిగినట్లు దుష్ప్రచారం చేసే నాయకులు జగన్ పక్కనే వుంటారని, అందుకే ఈడీ కేసుల్లో జగన్ ఎ1అయితే, విజయసాయిరెడ్డి ఎ2గా వున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎమ్.డి.ఇర్ఫాన్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు డి.రవికుమార్ పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణానికి సి.ఎస్.ఆర్ నిధులు కేటాయించాలి

- కలెక్టర్ పోలిశెట్టి తేజ వినతి



**ఇబ్రహీంపట్నం జూలై 29(వార్తా ప్రభ ప్రతినిధి):** -డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ఇటీవల విడుదల చేసిన 4 కోట్ల సి.ఎస్.ఆర్ నిధులలో సుమారు కోటి యాభై లక్షల రూపాయలు శిధిలావస్థకు చేరుకున్న తుమ్మలపాలెం వి.టి.పి.స్ కెనాల్ వంతెన నిర్మాణానికి కేటాయించాలని జిల్లా కలెక్టర్ సృజనా కు వినతి పత్రం అందజేసారు తుమ్మలపాలెం ఎంపీటీసీ సభ్యులు మరియు జనసేన పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ. కేవలం వీటిపిఎస్ ప్రయోజనాల దృష్ట నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే నూతన బ్రిడ్జ్ నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని కోరారు. అదేవిధంగా ఎన్ టి టి పి ఎస్ నుండి రావాల్సిన 26 కోట్ల నిధులను కూడా వీలైనంత త్వరగా మంజూరు చేయాలని కాలుష్య నివారణ చర్యలపై వీ.టి.పి.ఎస్ యాజమాన్యంతో చర్చలు జరపాలని కలెక్టర్ ను కోరారు పోలిశెట్టి తేజ. తప్పకుండా సమస్యపై పూర్తిగా అధ్యయనం చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు జిల్లా కలెక్టర్.

## గన్నవరం విమానాశ్రయం నుంచి దేశంలో ప్రధాన నగరాలకు విమాన సర్వీసులు ఏర్పాటు చెయ్యండి

### పార్లమెంట్ లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుకి వినతి పత్రం

### అందజేసిన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి దేశంలోని పలు ప్రధాన నగరాలకు, ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభించాల్సిందిగా ఎం.పి కేశినేని శివనాథ్ (చిన్ని) కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి వినతిపత్రం అందజేశారు. విజయవాడ నుండి వారణాసి వయా వైజాగ్, విజయవాడ నుండి కలకత్తా వయా విశాఖపట్నం, విజయవాడ నుండి బెంగళూరు వయా హైదరాబాద్ లేదా కొచ్చి, విజయవాడ నుండి అహ్మదాబాద్, విజయవాడ నుండి పుణే విమాన సర్వీసుల ప్రారంభించాలని ఎంపి కేశినేని శివనాథ్ ఆ వినతిపత్రం లో పేర్కొన్నారు. ఇండిగో సంస్థ సర్వే చేసిన ఈ మార్గాల్లో విమాన సర్వీసులు తక్షణం ప్రారంభించేలా చూడాలని ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. ఎంపి కేశినేని శివనాథ్ అభ్యర్ధన పై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కింజరపు రామ్మోహన్ నాయుడుకి లిఖిత పూర్వకంగ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని ) ని అభినందించారు.

## ఉర్దూ స్కూల్లో హాజీ గౌస్ ఆర్థిక సహాయంతో శుభ్ దిన్ భోజన్ కార్యక్రమం



**కనిగిరి జూలై 29 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ ఉర్దూ స్కూల్లో శుభదిన్ భోజన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్కూల్ స్థలదాత షేక్ హాజీ గౌస్ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజీ గౌస్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్నదానం చేయడం చాలా తృప్తినిచ్చిందని హాజీ గౌస్ పేర్కొన్నారు. పామూరు పట్టణ టిడిపి ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, షేక్ ఫత్తు మస్తాన్, షేక్ కాజా రహమతుల్లా,చిన్న హజరత్, మాచర్ల రహిమాన్, షేక్ జిలాని బాష, సయ్యద్ రహమతుల్లా (బ్రూస్ లీ) షేక్ మస్తాన్, కోడి గుంపుల నాయబ్ రసూల్, శేషు అన్నదాత షేక్ హాజీ గౌస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం షేక్ ఖాదర్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

## హాజీ గౌస్ ఆధ్వర్యంలో ఘనంగా జయసింహారెడ్డి జన్మదిన వేడుకలు



**కనిగిరి జూలై 29 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కుమారుడు ముక్కు జయ సింహా రెడ్డి జన్మదిన వేడుకలు పామూరు పట్టణంలోని ఉర్దూ స్కూల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో పామూరు పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, షేక్ ఫత్తు మస్తాన్, ఆర్ ఆర్ రఫీ, కోడిగుంపల నాయబ్ రసూల్, షేక్ జిలాని, షేక్ మస్తాన్ సయ్యద్ రహమతుల్లా (బ్రూస్ లీ)యలమందల అస్లీమ్, శేషు, చిన్న హాజరత్, మాచర్ల రహిమాన్,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తదనంతరం షేక్ హాజీ గౌస్ ఆర్థిక సహాయంతో ఉర్దూ స్కూల్లోని విద్యార్థులకు, టిడిపి శ్రేణులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఏ పి ఎస్ డబ్ల్యు ఏ ఎస్ ఏ నగర అధ్యక్షులు గా కొప్పుల శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నిక



**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ స్టేట్ వార్డ్ అడ్మిస్ట్రేటివ్ సెక్రటరీఅసోషియేషన్ నగర అధ్యక్షులు గా కొప్పుల శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ కి అనుసంధానం గా విజయవాడ కమిటిని ఏర్పాటు. చేసుకోవడం జరిగింది. ఈ కమిటికి విజయవాడ నగర అధ్యక్షుడిగాకొప్పుల శ్యామ్ ను " సర్వ సభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ లో మొత్తం 19 మందిని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిక ఐన వారిలో ప్రధానకార్యదర్శిగా " హేమంతి పూడి", వైస్ ప్రెసిడేంట్స్ గా రాధారెడ్డి, విశ్వేశ్వరరావు,అక్సర్ సలీం షేక్,ఎన్నుకోగా ట్రేజరర్ గా రాజ్ కిరణ్ తో కలిపి మొత్తం 19 మందితోనగర కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడేంట్ బాబిషేక్, స్టాలిన్, అర్చన, మేకా శివరామకృష్ణ,రాంబాబు, విఘ్నేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుని కుటుంబంపై దాడి బాధాకరం

– వైసీపీ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం దాడుల సంస్కృతి దేవాలయాల వరకు ప్రాకడం బాధాకరమని వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. చిత్తూరు చెంగల్రాయకొండపై వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయ అర్చకుని కుటుంబంపై టీడీపీ నేత లోకేష్ దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం నాయకులు అధికారాన్ని చూసుకుని విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చివరకు దేవుడి సేవకు అంకితమైన అర్చక కుటుంబంపై దాడికి తెగబడటం అధికార పార్టీ నాయకుల అహంకారానికి నిదర్శనమన్నారు. ప్రజలందరూ బాగుండాలని పూజలు చేస్తూ.. సమాజ హితాన్ని కాంక్షించే అర్చకుల పట్ల దాడికి తెగబడే వారు ఎవరైనా పార్టీలకతీతంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులు ఈ దాడిని వీడియో కూడా తీశారని.. దాని ఆధారంగా నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అర్చకులు/ పురోహితులపై దాడులు జరగకుంగా.. వారి హక్కులను కాపాడే విధంగా కఠినమైన చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అభిప్రాయపడ్డారు.

## శ్రీ కనకదుర్గమ్మ కి వైభవంగా ఆషాఢ మాసం సారె సమర్పించిన ద్వారకా తిరుమల అర్చకులు



**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆషాడ మాసం సందర్భంగా దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించు కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, ద్వారకా తిరుమల నుండి ఇంద్రకీలాద్రి పైనున్న శ్రీ కనకదుర్గ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు గాను ద్వారకా తిరుమల ఆలయ ప్రధానార్చకులు భాను గారు, సహాయ కార్యనిర్వాహణాధికారి దుర్గ రావు గారు మరియు బృందం అమ్మవారికి ఆషాడ సారె సమర్పించుటకు విచ్చేయగా వీరికి దుర్గ గుడి ఆలయ కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామరావు గారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవారికి పవిత్ర సారె సమర్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వహణాధికారి గారు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేసినారు. అనంతరం ద్వారకా తిరుమల దేవస్థానం వారు దుర్గ గుడి కార్యనిర్వాహనాధికారి గారిని సత్కరించి, శ్రీ స్వామి వారి దేవస్థానం శేషవస్త్రం, ప్రసాదములు మరియు చిత్రపటములు అందజేశారు.

## రాష్ట్ర స్థాయి రోప్ జంపింగ్ లో గురుకుల విద్యార్థికి ప్రధమ స్థానం




**రెడ్డిగూడెం జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి):**నంద్యాల, ప్రధమనందీశ్వరంలో జరిగిన రాష్ట్ర స్థాయి రోప్ జంపింగ్ పోటీలలో రంగాపురం గురుకుల పాఠశాలలో చదువుతున్న 8 వ తరగతి విద్యార్థిని ఎక్కిరాల లౌఖ్యశ్రీ ప్రధమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ పొందినట్లు ప్రిన్సిపాల్ ఎస్ తబిత తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పిడి సిహెచ్ సునీత, పిఇటి ఎన్ అరుణ, ఉపాధ్యాయులు, సిబ్బంది లౌఖ్యశ్రీ ని అభినందించారు

## శ్రీవారి సన్నిధిలో కుటుంబ సభ్యులతో డాక్టర్ ఉగ్ర

**కనిగిరి జూలై 29 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కుటుంబ సభ్యులతో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని సోమవారం దర్శించుకున్నారు. ఆదివారం కాలినడకన తిరుమలేశుని దర్శనార్థం డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ధర్మపత్ని డాక్టర్ కవిత, కుమారుడు జయసింహారెడ్డి, కుమార్తె ఊహ శ్రీ తిరుమలకు చేరుకుని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి పట్టు వస్త్రం బహుకరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. నరసారెడ్డి దంపతులు, తదితరులు వారి వెంట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.



# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమ ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**చిత్తూరు వీరప్పన్ పెద్ది రెడ్డి రామచంద్రరెడ్డి**

**కొడుకుతో కలిసి భూకబ్జాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు**

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై విరుచుకు పడ్డ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని చిత్తూరు వీరప్పన్ గా మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అభివర్ణించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికార దుర్వినియోగం పై సోమవారం ఆయన పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని తమ ఇంటివద్ద వున్న తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అబ్బా కొడుకుల ఆగడాలతో ప్రజలు తిరగబడి పుంగనూరులో అడుగు పెట్టకుండా అడ్డుకున్నారని ఎద్దేవా చేశారు. వారి దాడులు, దారుణాలు చెప్పకుండా టీడీపీ పై పడి ఏడుస్తున్నారు వారి కబ్జాలు, దోపిడీల గురించి ప్రజలు పిటీషన్లు, వినతి పత్రాల ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. పుంగనూరుకే పరిమితం కాకుండా జిల్లా మొత్తం మీద పడి దోచేశారు. తండ్రి ఎమ్మెల్యే, కొడుకు ఎంపీ, అనచరులు మరోచోట పోటీ చేసి చిత్తూరు జిల్లాలో వేల కోట్లు దోచుకున్నారని బుద్దా ఆరోపించారు. చిత్తూరు జిల్లా వీరప్పన్ గా పెద్దిరెడ్డికి నామకరణ చేస్తున్నామని ప్రకటించారు. వారి దోపిడీకి అడ్డం వస్తున్నారనే చంద్రబాబు ను ఓడించేందుకు వందల కోట్లు కుప్పంలో ఖర్చు పెట్టారు. ప్రజల సొమ్మును దోచుకుని.. ఆ సొమ్ముతో ఓడిస్తాననే గుడ్డి నమ్మకంతో చంద్రబాబుపై శపధం చేశారు అందుకే ఎదురుదెబ్బ తిన్నారని అన్నారు. చంద్రబాబును ఓఢించడం కాదు కదా.. ఆయన దరిదాపుల్లోకి కూడా వెళ్లలేకపోయారని ఎద్దేవా చేశారు. చిత్తూరు జిల్లా వీరప్పన్ పెద్ది రెడ్డి అక్రమ ఆస్తులను అధికారులు జప్తు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు పై రాళ్లు వేయించి ఆయన పర్యటనను



అడ్డుకున్న నీచ చరిత్ర వాళ్లదిచిత్తూరు జిల్లా వీరప్పన్ ఆస్తులు మొత్తం అవినీతిమయం.. కాబట్టి కేసులు పెట్టి అరెస్టు చేయాలి. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను సుమోటాగా తీసుకుని ఈడీ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి. చంద్రగిరి చెవిరెడ్డికి, తిరుపతి భూమనకు, నగరి రోజాకు వదిలి.. మిగతా ప్రాంతాలు మొత్తం పెద్దిరెడ్డే దోచుకున్నారని దుయ్యబట్టారు. టీడీఆర్ బాండ్ల లో భూమన, దాడులకు చెవిరెడ్డి, అతని కుమారుడు పాల్పడ్డారుటీడీపీ ఎమ్మెల్యే నానిపై దాడి చేసి చంపేందుకు యత్నించారు. పెద్ది రెడ్డి ఆస్తులను స్వాధీనం చేసుకుని విచారణ చేయాలన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లను మించి ఈ వీరప్పన్ దోపిడీ జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను అభ్యర్ధిస్తున్నా2019 నుంచి 2024 వరకు దోచుకున్న అటవీ సంపదపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. నేను ఒక కామన్ మెన్ గా ఈ దోపిడీపై ఫిర్యాదు చేస్తున్నా.....ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని సీబీఐకి లేఖ రాసి వారి ఆస్తులను జప్తు చేయాలని బుద్దా అన్నారు.

ఒక్కరోజు ఐదు వందల మంది పెద్దిరెడ్డి అక్రమాలపై ఫిర్యాదులు చేశారంటే వారి దోపిడి ఎలా ఉందో అర్ధం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం కూడా సీఐడీ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డీజీపీకి లేఖ రాస్తానన్నారు. మరోసారి ఇంతటి అక్రమాలకు ఎవరూ పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెద్దిరెడ్డికి ఇన్ని ఆస్తులు ఎలావచ్చాయో దర్యాప్తు బృందాలు నిగ్గు తేల్చాలన్నారు. సుజనాతో ఎటువంటి విభేదాలు నాకు లేవు. ఎవరో కావాలనే ప్రచారం చేయిస్తున్నారు ఈజిల్లాకు ఇన్ ఛార్జిగా ఉన్నప్పటి నుంచి ఆయనతో నాకు అనుబంధం ఉందినన్ను టీడీపీ నగర అధ్యక్షుడిగా చేసింది కూడా సుజనా చౌదరే అని బుద్దా ప్రకటించారు. ఆనాడు కేశినేని నాని వ్యతిరేకించినా... సుజనా నన్ను ప్రోత్సహించారు. మొన్న పోటీ చేసే ముందు కూడా నాకు ఫోన్ చేసి నా అభిప్రాయం కూడా అడిగారు. అటువంటి వ్యక్తితో నాకు విభేదాలు ఎందుకు ఉంటాయి.. పబ్లిసిటీ లేకుండా పది మందికి మంచి చేసే గుణం ఉన్న వ్యక్తి సుజనా చౌదరి అన్నారు. నా జీవితంలో నేను ఆయనతో ఎప్పుడూ గొడవ పడను అన్నారు. ఏ సమావేశంలో తెదేపా సీనియర్ నాయకుడు కామ దేవరాజ్, పి చిన సుబ్బయ్య, పేరాబత్తుల రమణ, మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ కి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది ఆషాడ మాసం సారె సమర్పణ



**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆషాడ మాసం సందర్భంగా దేవస్థానం నందు ఆలయ ఇంజినీరింగ్ విభాగం వారు ప్రతి సంవత్సరంలాగే శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆలయ ఇంజినీరింగ్ విభాగం వారి ఆహ్వానం మేరకు డిప్యూటీ కలెక్టర్ మరియు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు విచ్చేయగా ఇంజినీరింగ్ విభాగం అధికారులు వీరికి స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం జమ్మిదొడ్డి లోని దేవతా మూర్తుల వద్ద ఆలయ వైదిక సిబ్బందిచే పూజలు నిర్వహించి కార్యనిర్వాహనాధికారి వారు, ఉప కార్యనిర్వాహనాధికారి వారు మరియు ఇంజినీరింగ్ అధికారులు మరియు ఏఈఓ లు కొబ్బరికాయలు కొట్టి సారె కార్యక్రమంను ప్రారంభించారు కుటుంబసభ్యులతో కలిసి ఊరేగింపుగా కనకదుర్గా నగర్ మీదుగా ఆలయమునకు చేరుకొనగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం మహామండపం 6వ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, అందరికీ ఆశీర్వాదం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆలయ



స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ , ఉప కార్యనిర్వాహణాధికారి లీలాకుమార్ , కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి, డి ఈ లు కోటేశ్వర రావు, రవీంద్రనాధ్ ఠాగూర్, ఏఈఈలు బొప్పన అశోక్ కుమార్, సి హెచ్ సునీల్, మస్తానయ్య, మాదాల విజయ కృష్ణ లు, ఏఈఓలు పి చంద్ర శేఖర్, పి.సుధారాణి, ఎన్ రమేష్, జంగం శ్రీనివాస్ , వైదిక సిబ్బంది, కాంట్రాక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు సంతృప్తికరమైన పరిష్కారం అందించాలి

### – అధికారులకు ఆదేశాలు ఇచ్చిన విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ పశ్చిమ జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదులను శాఖాధిపతులే ఫీల్డ్ కి వెళ్లి పరిశీలన చేసి తగు



పరిష్కారాన్ని ఇవ్వాలని శాఖాధిపతులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఒక్క ఫిర్యాదు ఒక ఉదాహరణగా తీసుకొని వారికి పరిష్కారం ఇవ్వటమే కాకుండా ఇటువంటి సమస్యలకు ప్రజలందరికీ పరిష్కార మార్గం చూపించేటట్టుగా విధులు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. ఉదాహరణకి పబ్లిక్ టాయిలెట్ నుండి దుర్వాసన వస్తున్నదని ఒక ఫిర్యాదు రాగా, ఆ సమస్యని తక్షణమే పరిష్కరించడమే కాకుండా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మరుగుదొడ్ల అన్నిటినీ పరిశీలించి ఇటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకునే బాధ్యత శాఖాధిపతులదని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థలో ఉన్న అన్ని శాఖలు ఒకరి ఒకరు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎత్తకుండా చూసుకోవాలి అని అన్నారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం ఫిర్యాదులు 17 అందగా, అందులో అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగానివి 5, ఇంజనీరింగ్ సంబంధించినవి 4, ప్రజారోగ్యం 3, యు సి డి 2, హార్టికల్చర్, రెవెన్యూ, ప్రాజెక్ట్స్ సంబంధించినవి 1 అందాయి. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో పాటు అడిషనల్ కమిషనర్ జనరల్ డాక్టర్ ఏ మహేష్, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ కే వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఏం ప్రభాకర్ రావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నవళి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్ చీరన్ రాయ్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాసరావు, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ బి సోమశేఖర్ రెడ్డి, ఆర్ ఎఫ్ ఒ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలనే దృక్పథంతో మీకోసం కార్యక్రమం - జిల్లా ఎస్పీ




**మచిలీపట్నం జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి సమస్యను ఒక ప్రత్యేక కోణంలో నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి నిర్ణీత సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి పోలీస్ వారిపై నమ్మకాన్ని పెంపొందిస్తాము. ప్రజలు ఎదుర్కొనే సమస్యను చట్ట పరంగా పరిష్కరించి, న్యాయం అందించడానికి కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు మీకోసం కార్యక్రమంలో వారి సమస్యలను గూర్చి ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి మీ సమస్యలు చట్టపరిధిలో విచారణ జరిపి, నిర్ణీత సమయంలోపల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఫోన్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అంతేకాక ప్రజలకు ప్రతి సోమవారం అందుబాటులో ఉండి వారి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారం అందించే దిశగా కృషి చేస్తామని భరోసా కల్పించారు. స్పందన కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు అందాయి. ఆ సమస్య తీవ్రత ఆధారంగా సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

**ఫిర్యాదుల వివరాలు** తాళి కట్టిన భర్త తోడుగా ఉంటాడనుకుంటే అదనపు కట్నం కోసం వేధిస్తూ మరొక వివాహానికి సిద్ధమవుతున్నాడని న్యాయం చేయాలని పెనమలూరు నుండి ఒక వివాహిత ఫిర్యాదు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓడ్చి డిగ్రీ వరకు చదువుకున్నానని, దగ్గర బంధువుల్లో ఒకరు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి తమ వద్ద నుండి డబ్బులు వసూలు చేసి ఉద్యోగం గూర్చి సమాధానం ఇవ్వడం లేదని మోసపోయానని న్యాయం చేయమని అవనిగడ్డ నుండి ఒక యువకుని ఫిర్యాదు. కడుపున పుట్టిన కన్న బిడ్డలకు తమను పోషించడం భారంగా మారిందని, అందువల్ల ఇంటిలో కూడా ఉండనివ్వకుండా బయటకు గెంటివేసారని, నిలువ నీడ లేక అల్లాడుతున్నామని న్యాయం చేయమని గుడివాడకు చెందిన ఒక వృద్ధుని ఫిర్యాదు

# కేంద్ర బడ్జెట్‌పై ఎన్ఎస్ఈ ఎండీ అండ్ సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ స్పందన

**విజయవాడ: జూలై 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మోడీ 3.0 ప్రభుత్వంలో 2024 కేంద్ర బడ్జెట్‌పై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)హొఎండీ అండ్ సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ తన స్పందన తెలియజేశారు. "2024-25హొఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌హొసమర్పించినహొబడ్జెట్,హొ ప్రభుత్వ రంగంతో పాటు ఉద్యోగాల కల్పనలో ప్రైవేట్ రంగం కూడా పాలుపంచుకునేలా చేయడం ద్వారాహొభారతదేశంలో ఉద్యోగాల కల్పనకు భారీ పూచీకత్తును అందించారు. అదే సమయంలో భారతదేశం నంబర్ వన్ స్టార్టప్ నేషన్‌గా, పారిశ్రామికవేత్తల దేశంగా అవతరించేలా ఏంజెల్ ట్యాక్స్ పై మినహాయింపు.. అలాగే ముద్ర లోన్ స్కీమ్ పరిమితిని ఒక్కో వ్యక్తికి రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచడం ద్వారాహొభరోసా ఇచ్చారు. హొవర్క్‌ఫోర్స్‌లో మహిళలహొ భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు, భారతదేశం మరింత జనాభా డివిడెండ్‌ను పొందడంలో సహాయపడేందుకు భారతదేశ కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడంపై కూడా ఆమె దృష్టి సారించారు. ఉద్యోగాల కల్పనలో భాగంగా నైపుణ్యాభివృద్ధి చేయాలనే ఆమె ఆలోచన స్వాగతించతగినది, అయితే మౌలిక వసతులహొ వ్యయాన్ని చెక్కుచెదరకుండా ఉంచడం, ద్రవ్య లోటును 5.1 శాతం అంచనా నుండి 4.9 శాత వద్ద తగ్గించడం వినూత్నమైన ఆలోచన. 2025-26లో 4.5 శాతం ఆర్థిక లోటుకు గ్లైడ్ పాత్ ఇవ్వడం ద్వారా భారతదేశం యొక్క దీర్ఘకాలిక క్రెడిట్ రేటింగ్ మెరుగుపడుతుందని నిర్ధారిస్తూ ప్రత్యక్ష లేదా పరోక్ష పన్నుల నిర్మాణంతో పెద్దగా సంబంధం లేకుండా, ఈ విషయాలన్నీ సాధించబడనున్నాయి" అని ఆశిష్‌కుమార్ చౌహాన్ పేర్కొన్నారు.

# జీవితమంటే!!....




జీవితము సాగరము
ఆటుపోట్లు సహజము
అన్నిటికీ తట్టుకొని
చేరాలి విజయ తీరము
జీవితం కాదు కాదు
వడ్డించిన విస్తరి
పరికింప లేదు లేదు
సులభతరం చదువరి
జీవితానికర్థముజి
ఉండాలి పరమార్థము
మంచి మంచి పనులతో
కావాలి సార్థకము
బ్రతుకుల్లో ముసిరిన
విస్తార ఇక్కట్లు
ఉండవు కలకాలము
అమావాస్య చీకట్లు
సుఖదుఃఖాల మిళితము
గెలుపుఓటములమయము
మానవుని జీవితము
సృష్టిలోన ఉన్నతము
జీవితమే యుద్ధము
చేయాలి నిరంతరము
అప్రమత్తంగా ఉండి
కావాలోయ్! సిద్ధము
విలువైనది జీవితము
కాకూడదోయ్! విఫలము
అవరోధాలున్ననూ
అధిగమిస్తే విజయము
పూలపాన్పు అనుకోకు
అతిగా ఇక ఆశించకు
ఉన్న దానిలో సంతృప్తి
ఉన్నచో పరి సమాప్తి
జీవితము పోరాటము
ఉందిలే! ఆరాటము
చూపాలోయ్! సాహసము
జరుగునోయ్! అద్భుతము
జీవితాన అవసరము
అత్యంత జాగ్రత్తలు
లేకుంటే ఛిద్రము
చేసుకోవాలి భద్రము

**-గద్వాల సోమన్న**
9966414580

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరయ్యాయి -ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

● ఎన్డీఏ కూటమి నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే



**మైలవరం,జూలై 29 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గం లోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 22.5 కోట్లు నిధులు మంజూరైనట్లు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు. మైలవరం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాద్ మాట్లాడు తూ జి.కొండూరు మండలాని కి రూ. 5 కోట్లు, మైలవరం మండలానికి రూ. 5 కోట్లు, రెడ్డిగూడెం మండలానికి రూ. 5కోట్లు, ఇబ్రహీంపట్నం మండలానికి రూ. 5 కోట్లతో పాటు విజయవాడ రూరల్ మండలానికి 2.5 కోట్ల రూపా యల నిధులు కేటాయించినట్లు తెలియ జేశారు. వీటితో పక్కా డ్రైన్లు, సిసి రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఎన్డీఏ మహాకూటమిలో భాగస్వామపక్షాలైన బీజేపీ, జనసేన పార్టీల నేతలందరినీ కలుపుకొని ముందుకు సాగాలన్నారు. పార్టీలో అంతః కలహాలకు తావులేదనీ, స్థానిక నాయకులు నిజమైన కార్యకర్తల ను గుర్తుంచుకోవాలని సూచించారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తల పైనే తన దృష్టి అంతా ఉంటుందని స్పష్టంచేశారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసేందుకే రాజకీయాలన్నారు. ఇంతటి ఘన విజయాన్ని ప్రజల మంచి కోసం ఉపయోగించాలన్నారు. మైలవరం, రెడ్డిగూడెం మండలాలకు తన కార్యాలయ ప్రతినిధిగా విశ్రాంత డీఈ నాగమల్లేశ్వ రరావు ని నియమిస్తున్నట్లు వెల్లడించారు. ఎవరికైనా సమస్యలు ఉంటే ఆయన దృష్టికి తీసుకెళ్లాల న్నా రు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దాతల ప్రోత్సాహంతోనే విద్యాభివృద్ధి సాధ్యం..



**హనుమాన్ జంక్షన్,జూలై 29 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమల్లె నందు ప్రధానోపాధ్యాయులు ఎన్ లోధర్ పాల్ అధ్యక్షతన శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా శుబ్ దిన్ భోజన్ (తిధి భోజన్ ) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పాఠశాల దాత యనమదల సుధాకర్ గారు విద్యార్థినీ,విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయడమైనది ప్రధానోపాధ్యాయులు లూథర్ పాల్ మాట్లాడుతూ దాతల ప్రోత్సాహకాన్ని అందుకుని విద్యలో మంచిగా రాణించాలని ఆకాంక్షించారు అల్పాహారం ఏర్పాటు చేసిన యనమదల సుధాకర్ గారిని హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు అభినందించారు పాఠశాలలో పనిచేస్తున్న ఐఎఫ్పిలకు లకు వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయాన్ని కూడా అందిస్తామని సుధాకర్ ప్రధానోపాధ్యాయులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు దారపు రెడ్డి భాస్కరరావు, పరసా రాజేష్, జవ్వాది పద్మ, నందిగం, సువర్చలాదేవి, వి వెంకటేశ్వర దేవి,దివి పార్థసారథి, బి రాజశేఖర్ మరియు వెలమర్తి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు మహనీయులు పేర్లు అభినందనీయం

● టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి



**కాకినాడ రూరల్/కరప, జూలై 29 (వార్తాప్రభ) :** సమాజానికి అనేక రకాలుగా సేవలందించిన సమాజసేవ కులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టడం అభినం దనీయమని టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాశాఖ అమలు చేసే పథకాలకు సర్వే పల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లను పెట్టినందుకు మంత్రి నారా లోకేశ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆయన అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో అన్ని పథకాలను జగన్ పేరుతో అమలు చేశారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించే వారి పేర్లతో పథకాలకు శ్రీకారం చుట్టడం మంచి పరిణామమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయితీల అక్రమాలపై కలెక్టరుకు ఫిర్యాదు



**కాకినాడ,జూలై 29 (వార్తాప్రభ) :** రూరల్ గ్రామాలైన పండూరు, తూరంగి ,తిమ్మాపురం, సూర్యారావుపేట గ్రామాలలో జరుగుతున్న అనేక అక్రమ నిర్మాణాలు, అవకతవకలపై జిల్లా బిజెపి కార్యదర్శి కాళ్ళ ధనరాజు సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో గ్రీవెన్స్ లో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. గతంలో రెండు నెలల క్రిందట ఈ అక్రమాలపై ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో , మరొకసారి కలెక్టర్లుకు పిర్యాదు చేసారు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించకపోతే రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ సమస్యను తీసుకు వెళ్తామని తెలిపారు. కలెక్టరు వెంటనే స్పందించి ఈ అక్రమాలపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పండూరు, తిమ్మాపురం గ్రామంలో అనధికార భవన నిర్మాణాలపై, సూర్యారావుపేటలో సిఎస్ఆర్ నిధులు అవకతవకలపై, తూరంగిలో డీమార్ట్ పై విధించిన పన్నుల అవకతవకలపై కాళ్ళ ధనరాజు కలెక్టరుకు ఈ సందర్భంగా ఫిర్యాదు చేశారు.

# లింగారెడ్డి పాలెం గ్రామ అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరించండి

● జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి సర్పంచ్ వినతిపత్రం



**కోడూరు,జూలై 29 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన లింగారెడ్డి పాలెం గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని ఆ గ్రామ సర్పంచ్ యర్రం శెట్టి శ్రీ దుర్గా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం నాడు మీకోసం కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డ వచ్చిన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు గ్రామ సర్పంచ్ శ్రీ దుర్గా కోడూరు మండల పాత్రికేయులకు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని జరుగువాని పాలెం, నక్క వాని దారి, చిన్న గుడి మోటు, పెద్ద గుడు మోటు గ్రామాలు ఉన్నాయని,ఆ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించాలని కోరారు. తాము ఇచ్చిన వినతి పత్రంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారని ఈ సందర్భంగా ఆయనకు లింగారెడ్డి పాలెం పంచాయతీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో యర్రం శెట్టి దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదినారాయణను పరామర్శించిన కొనకళ్ళ నారాయణరావు



**కోడూరు,జూలై 29 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణను కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు పరామర్శించారు. రెండు రోజుల కిందట ఆదినారాయణ తండ్రి సుబ్బారావు మృతి చెందగా సోమవారం నాడు పిట్టలంకలోని ఆదినారాయణ నివాసంలో సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, మాజీ ఎంపిటిసి గుత్తి ప్రసాద్, సంఘ వెంకట కృష్ణారావు, మాచవరపు అశోక్, మట్టా రాధాకృష్ణ, కోనపు రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సమష్టిగా కృషి అవసరం - ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,జూలై 29 (వార్తాప్రభ) :** ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయ విబేధాలు పక్కనపెట్టి, మండల అభివృద్ధికి సమష్టిగా కృషిచేయాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. కాకినాడ రూరల్ మండల సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ బందిలి విరీష అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే నానాజీ మాట్లాడారు. ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో అఖండ మెజార్టీతో గెలిపించి, బాధ్యత అప్పగించారని, వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి పూర్తిస్థాయిలో పనిచేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలన్నారు. ఎన్నికల ముందు ఏ గ్రామం వెళ్లినా డ్రెయిన్లు లేవని, తాగునీరు సక్రమంగా రావడం లేదని సమస్యలు చెప్పేవారని వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి, నిధులు సమకూరుస్తానన్నారు. అధికారులు గ్రామాలవారీగా ప్రతిపాదనలు చేసి ఇవ్వాలన్నారు. వైద్యాధికారులు, కార్యదర్శులు పారిశుధ్యపనులు నిర్వహిస్తూ, రక్షిత మంచి నీరందించి, వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా తగినచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధశాఖల పనితీరుపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. డ్రెయిన్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం వల్లనే ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు వరినాట్లు, వెదజల్లిన పొలాలు నీట మునిగాయని సర్పంచ్లు, ఎంపీటీసీలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నానాజీ స్పందించి మురుగుకాలువ పరిస్థితి ఏమిటని సంబంధిత అధికారిని ప్రశ్నించారు. మూడేళ్లుగా ఒకే కాంట్రాక్టర్ డ్రయిన్ పనులకు టెండర్లు వేయడం వల్ల, పనులు సక్రమంగా చేయించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. కాంట్రాక్టరుతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపి, ఇప్పటికే నెలరోజులుగా ప్రొక్లెయిన్ ఏర్పాటుచేసి నియోజకవర్గంలోని డ్రెయిన్లలో గుర్రపుడెక్క తొలగించామని,మరో నెలరోజులు ప్రొక్లెయిన్ ఇస్తానని అవసరమైన చోటకు తీసుకెళ్లి పనిచేయించుకోవాలన్నారు. ముందుగా మండల ఎంపీటీసీలు, సర్పంచ్లు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తమను పరిచయం చేసుకుని ఎమ్మెల్యే నానాజీని సత్కరించారు. ఎంపీపీ బందిలి విరీష ఎమ్మెల్యేగా గెలుపొంది, మొదటిసారిగా మండల సమావేశానికి విచ్చేసిని ఎమ్మెల్యే నానాజీని ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమానికి వైసీపీకి చెందిన జడ్పీటీసీ నులుకుర్తి రామకృష్ణ (కిట్టు) గైర్హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఆర్ రమేష్ నాయుడు, ఏఓ చంద్రశేఖర్, ఏడీఏ , తూరంగి, పండూరు, పీహెచ్సీ వైద్యులు డాక్టర్ , డాక్టర్,ఆర్ డబ్యూఎస్, హౌసింగ్ ఏఈఈలు , ఎంఈఓలు , వెలుగు ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

# వీర జవానుల బలిదానాలను. భావితరాలకు అందజేయాలి

● సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు....



**విజయవాడ,జూలై 29 (వార్తాప్రభ) :** కార్గిల్ విజయ్ దివస్ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వీర జవానుల బలి దానాలను స్మరించుకుంటూ... డెమె-్రకటిక్ పీ.ఆర్.టీ.యు ఆంధ్ర ప్రదేశ్ మరియు పి.అర్.టి.యు ఉపాధ్యాయ సేవాదళ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ గాంధీ నగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఉపాధ్యాయుల రక్తదాన సేవా కేంద్రం నకు ముఖ్యసీఅతిథిగా విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి.. భరత మాత సార్వభౌమాధికారాన్ని కాపాడటానికి. కార్గిల్ యోధులు చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్మరణీయమని. వారి త్యాగాల బలిదానా ల స్ఫూర్తిని ఉపాధ్యాయులు భావితరాలకు అంద. జేయాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ కార్గిల్ వీర జవానుల బలి దానాలకు నివాళులర్పిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వందలాది మంది ఉపాధ్యాయ హాజరు కావడం సామాజిక బాధ్యతతో 100 మంది ఉపాధ్యాయులు. రక్తదానంలో పాల్గొనడం. సంఘానికి గర్వకారణం అన్నారు. ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధనకు మాత్రమే పరిమితం కాదని సామాజిక బాధ్యతలను. నిర్వర్తించడంలో ముందుంటారని. అన్నారు. ఇంటర్నేషనల్ లయన్ నాయకులు మూల్పూర ఉపేంద్ర మాట్లాడుతూ ఒక పక్క ఉపాధ్యాయ సమస్యల పై పనిచేస్తూ మరో ప్రక్క ఉపాధ్యాయ సేవాదళ్ పేరుతో రక్తదాన కార్యక్రమాలు వరద బాధితుల సహాయ శిబిరాలు. పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ స్టడీ ప్రభుత్వ పాఠశాలల విజయభేరి. వంటి. కార్యక్రమాలు అనితర సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పిఆర్టియు నాయకులు. జీ.వీ.ఎస్ పెరుమాళ్ళు,నున్న రాంబాబు,డి. సత్యనారాయణ, మరి ప్రభాకర్, అక్బర్ బాషా, జ్ఞానేశ్వర్ రావ్, రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వరరావు, ఆజాద్, టి.శ్రీను శిరీష పద్మకోటి తదితరులు పాల్గొన్నారు.

# పెడన పురపాలక సంఘానికి 21 లక్షలు గ్రాంట్ మంజూరు

● ఎమ్మెల్యే కాగిత కృషితోనే సాధ్యం



**పెడన,జూలై 29 (వార్తాప్రభ) :** పురపాలక సంఘానికి 21 లక్షలు నిధులు మంజూరయ్యాయని బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు చెప్పారు. సోమవారం సాయంత్రం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 106 పురపాలక సంఘాలకు మంత్రి నారాయణద్వారా 50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి అన్నారు. ఇందులో భాగంగానే పెడనకు 21.48 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. ఎనిమిది లక్షల రూపాయలతో డ్రైన్స్ లో సిల్ట్ తీయించేందుకు టెండర్స్ పిలిచినట్లుగా వివరించారు కాగిత కృష్ణ ప్రసాద్ పట్టణ సమస్యల మీద ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని తెలిపారు. రక్షిత మంచినీటి పథకాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రక్షిత మంచినీటి పథకాలను కొనసాగించాలని ముఖ్యమంత్రి కి ఇప్పటికే శాసనసభ్యుని ద్వారా ప్రతిపాదనలు వెళ్లాయని అన్నారు. కాలనీలో డ్రైన్స్ కు ఔట్లెట్స్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పట్టణంలో ఆరోగ్యకర పరిస్థితులు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పురపాలక సంఘంలో ప్రస్తుత పాలకవర్గం పట్టు కోల్పోయిందని చెప్పారు. ఫలితంగానే కాగిత కృష్ణ ప్రసాద్ కు 5700 ఓట్ల మెజార్టీ లభించింది అని వేణు వివరించారు.

# ఏకత్వ పాఠశాలలో ఘనంగా విద్యార్థి నాయకుల ఎన్నికలు





**వీరుల,జూలై 29 (వార్తాప్రభ) :** పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాల లో కెప్టెన్, వైస్ కెప్టెన్ల విద్యార్థి మండలి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రూరల్ ప్రాంతంలోని విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగరీత్య పట్టణాలకు వెళ్ళినప్పుడు సమాచార నైపుణ్యం, విశ్వాసం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొంతున్నట్లు తెలిపారు. అటువంటి తరుణంలో ఈ నందిగామ నియోజకవర్గంలో విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను బోధించేటటువంటి ఏకత్వ పాఠశాలను ఏర్పాటు చేయటం సంతోషకరమని అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ మనోజ్ అమరనేని మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థిలో దాగి ఉన్న నాయకత్వపు లక్షణాలను వెలికి తీయడం వారిని ఉన్నత విద్యార్థులుగా తీర్చిదిద్ది జాతీయ అంకితం చేయడమే వారి ధ్యేయమని అన్నారు. అంతేకాకుండా తమ పాఠశాలలో చదువుకు మాత్రమే కాకుండా ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా పెద్దపీట వేస్తామని అన్నారు. అనంతరం విద్యార్థి నాయకులుగా ఎన్నికైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ నాయకుడు నాయకత్వం అంటే అదేదో ఒక పెద్ద పదవో, కిరీటము కాదని ఒక బాధ్యత అని తాము చేసే పనులు పాఠశాలలోని విద్యార్థులందరికీ ఆదర్శంగా ఉండాలని నేటి విద్యార్థి నాయకులే రేపటి భావిభారత భవిష్యత్తు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అమర్నేని రమేష్ బాబు, డైరెక్టర్స్ అమరనేని కార్తీక్, సింధు, శాంతి, వైస్ ప్రిన్సిపల్ ఐశ్వర్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట,జూలై 29 (వార్తాప్రభ) :** స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్, విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో 7వ రోజు అయిన సోమవారం నాడు మధ్యాహ్నం సామాజిక భాగస్వామ్య దినోత్సవంలో భాగంగా స్థానిక జగ్గయ్యపేట పట్టణంలోని జీవీజే జడ్పీహెచ్ పాఠశాల నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి జాతీయ కోశాధికారి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొని విద్యార్థులకు రుచికరమైన భోజనాలను వడ్డించి అనంతరం వారితో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు శుభదిన్ భోజనం అందజేత







**మైలవరం,జూలై 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో భాగంగా నూతనంగా ప్రవేశపెట్టిన శుభదిన్ భోజనం (తిధిభోజనం) కార్యక్రమాన్ని ఎంఈఒ-2 ఎల్.బాలు సోమవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఒ బాలు మాట్లాడు తూ ప్రతి స్కూల్ లో మెనుప్రకారం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాన్ని అందించడం జరుగుతు ఒదన్నారు. అయితే పిల్లలు జంక్ ఫుడ్స్, పాస్ట్, ఆయిల్ ఫుడ్ లకు అలవాటు పడకుండా ఉండేందుకు వారంలో ఒకరోజు ఆరోగ్యాన్ని కాపాడే పండ్లు, తీపిపదర్ధాలు, పెరుగు వంటివి విద్యార్థు లకు అలవాటు చేయాలని ప్రభుత్వం ఈ నూతనంగా విధానన్ని ప్రవేశ పెట్టింద ని వెల్లడించారు. సమాజంలో మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ ను అడిగిన వెంటనే విద్యార్థులకు పండ్లు,స్వీట్లు అందించారని ఎం ఈ ఒ తెలిపారు. ఎంపిపి పాఠశాల విద్యార్థులతో పాటు అంగన్ వాడీ చిన్నారులకు కూడా కోయ సుధ ఈ ప్రత్యేక మెనూ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి డి. విజయలక్ష్మి సభ్యులు కవిత,ధనలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పశువుల చావిడి దగ్ధం..!

● చావడిలో ఉన్న మూడు గెదలు మృతి..





**కోడూరు, జూలై 29 (వార్తాప్రభ) :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువుల చావిడి దగ్ధం మైన సంఘటన కోడూరు ఒకటో వార్డు నందు చోటుచేసుకుంది. సోమవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో గ్రామానికి చెందిన కోట రాంబాబు పశువుల చావిడిలో ఒక్కసారిగా మంటలు చెలరేగి లోపల ఉన్న నాలుగు గేదెలలో మూడు గెదలు మృతి చెందాయి. అదే సమయంలో కరెంట్ పోవడంతో మంటలను గమనించిన రాంబాబు ఒక గెదను సురక్షితంగా బయటకు తీశారు. మృతి చెందిన గేదల విలువ రెండు లక్షల వరకు ఉంటుందని రాంబాబు తెలిపారు.

# ఇన్చార్జి తాసిల్దారుగా పద్మప్రియ



**కోడూరు, జూలై 29 (వార్తాప్రభ) :** కోడూరు మండల ఇన్చార్జి తాసిల్దార్ గా పద్మ ప్రియ బాధ్యతలు చేపట్టారు. కోడూరు తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న పద్మప్రియను ఇంచార్జ్ తహసీల్దారుగా నియమించారు. కాగా ఇప్పటివరకు ఎన్నికల విధుల్లో భాగంగా కోడూరు తాసిల్దార్ గా వచ్చిన టి. శ్రీనివాసరావు అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ అయ్యారు.

# పాఠశాలలో సామాజిక భాగస్వామ్యం తో సహపంక్తి భోజనాలు




**ఇబ్రహీంపట్నం,జూలై 29 (వార్తాప్రభ) :** కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సామాజిక భాగస్వామ్య దినోత్సవం (కమ్యూనిటీ ఇన్వాల్వ్మెంట్ డే) తిథి భోజనాలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. పెళ్లి, పుట్టిన రోజులు, పదవీ విరమణ సందర్భంగా భోజనాలు ఎలా నిర్వహిస్తారో అదే విధంగా పాఠశాలల్లో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతల ఆసక్తి మేరకు మధ్యాహ్న భోజనంతో అదనంగా పౌష్టికాహారాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నళిని ఆశాలత, ఎంఈవో - 1 సిహెచ్.పుష్పలత, ఎంఈవో - 2 రత్న శ్యాం బాబు, తల్లిదండ్రుల కమిటీ చైర్ పర్సన్ నూర్జహాన్ బేగం, హెచ్ఎం నాగమల్లేశ్వరి, ఉర్దూ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా, అనురాధ, మూలపాడు సీఆర్పీ నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది స్వాతి, సునీత, దుర్గాంబిక, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మానవతా సంస్థకు రూ॥ 18వేలు విరాళము అందజేసిన ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు దండమూడి జయలక్ష్మీ -సీతారామస్వామి దంపతులు..

● సంస్థ సభ్యులచే మోకా మాధవరావుకు ఘన సత్కారం.. ● రాబోవు రోజులలో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు.. ● ఆహ్లాద వాతావరణంలో మానవతా 5'వ పుట్టినరోజు వేడుకలు..





**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** స్థానిక మానవతా ఆఫీస్ నందు గుడివాడ మానవతా నూతన అధ్యక్ష కార్యవర్గం ఆధ్వర్యంలో అధ్యక్షులు అన్నపరెడ్డి గోపిరెడ్డి ఉపన్యాసంతో ప్రారంభమైన జూలై నెలాఖరు సమావేశము ఆహ్లాద పూరిత వాతావరణంలో జరిగినది. గుడివాడ మానవతా సంస్థ తన ఐదవ పుట్టినరోజు ఈరోజే కావడం విశేషం.. వక్తలు మానవతా సంస్థకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు దండమూడి జయలక్ష్మి, నియంత్రణ కమిటీ చైర్మన్ శేషగిరిరావు లు తమ ఉపన్యాసంలో మానవతా సంస్థ గురించి మరియు ప్రారంభ వ్యవస్థాపకులు గుత్తా రమేష్. తన మిత్రబృందం చే సంస్థ నిర్మాణము చేయటానికి చేసిన కృషిని అభివృద్ధి చేయబడిన కార్యక్రమాల గురించి వారి సేవలు కొనియాడినారు. గుడివాడ సంస్థ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు మాట్లాడుతూ సంస్థ చేయవలసిన నిర్మాణాత్మక పనులు గురించి సేవలు గురించి వివరించినారు. సంస్థ కన్వీనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సంస్థకి దాతలు చేసిన సేవలను వివరించినారు. అలాగే ప్రధాన కార్యదర్శి నందమూరి పద్మజ మాట్లాడుతూ నెలలో చేపట్టిన సంస్థ కార్యకలాపాలను వివరించారు. కోశాధికారి ఘంటా చంద్రశేఖర రావు మాట్లాడుతూ సంస్థ ఖర్చులను డిపాజిట్లు గురించి వివరించినారు. అనంతరము సంస్థ సన్మానించుకున్న విశిష్ట అతిథి మోక మాధవ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు చేసిన రచనలు, వ్యాసంగాలు, ప్రగతిశీల సాహిత్యము మరియు గజల్స్ గురించి విశదీకరించారు. ఈయన ఉత్తమ ఉపాధ్యాయులుగా అనేక సన్మానాలు పొందియున్నారు. మానవతా సంస్థకి పూర్వాధ్యక్షులైన దండమూడి జయలక్ష్మి -సీతారామస్వామి దంపతులు సంస్థకి 18,000 విరాళముగా అందజేసారు. ఈ నేపథ్యంలో వారికీ మానవతా సంస్థ తరపున హాజరైన సంస్థ సభ్యులు, కార్యవర్గ సభ్యులు అందరూ కృతజ్ఞతలు తెలియజేసారు. విశిష్ట అతిథి మోక మాధవ్ సన్మానానికి కార్యక్రమానికి గుడివాడ మానవతా ఉపాధ్యక్షులైన దండుమూడి సీతారామస్వామి వ్యాఖ్యాతగా వ్యవహరించగా., మంచి మాటలతోనే పాటలతోనే సభని ఉత్తేజపరిచినారు వారికి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే జరిగిన సమావేశానికి అల్పాహారం నందమూరి పద్మజ వితరణ తో ముగిసింది.

# సామాజిక న్యాయ స్ఫూర్తి ప్రధాత ఎస్ జైపాల్ రెడ్డి

● జైపాల్ రెడ్డి స్మారక సెమినార్లో డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు
● జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి ఆధ్వర్యంలో "డే లాంగ్ సెమినార్"



**హైదరాబాద్,జూలై 29 (వార్తాప్రభ) :** పుట్టుకతో ఉన్నత వర్గానికి చెంది నవాడైనా జీవితాంతం సమ సమాజాన్ని ఆకాంక్షించిన దార్శనికుల్లో రాజకీయ ప్రముఖుడు సూదిని జైపాల్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. మండల కమిషన్ నివేదికతో వి.పి.సింగ్ ప్రభుత్వం బీసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్లను ప్రవేశపెట్టినపుడు, నాటి ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా జైపాల్ రెడ్డి సేవలు చరిత్రలో సుస్థిరస్థానం సంపాదించుకున్నాయన్నారు. సోమవారం జాతీయ బీసీదళ్ ఆధ్వ ర్యంలో కాచిగూడ లోని రాష్ట్ర కార్యాలయంలో "సామాజిక న్యాయం-ఎస్.జైపాల్ రెడ్డి" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు పాల్గొని స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి చిత్రపటం వద్ద పుష్పాలు సమర్పించి, ఘనంగా అంజలి ఘటించారు. జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు, దుండ్ర కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్లో వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులు, సామాజికవేత్తలు... ప్రొఫెసర్ బాగయ్య, డాక్టర్ వెంకటరమణ, యుగంధర్ గౌడ్, రేఖారాణి, డాక్టర్ సరోజనమ్మ, గాదె సమ్మయ్య, ఎన్ రాధిక, ప్రొఫెసర్. శ్రీనివాస్, ప్రొఫెసర్ జి. సతీష్, మహేందర్ బాబు, మురళి కృష్ణ, లక్ష్మణ్ యాదవ్, మహేష్ పెరిక, రఘుపతి ముదిరాజ్, శ్రీనివాస్ రజక తదితరులు పాల్గొనీ ప్రసంగించారు. ఈ సెమినార్ లో డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు ప్రసంగిస్తూ స్వర్గీయ జైపాల్ రెడ్డి కేంద్ర పెట్రోలియం మంత్రిగా ఉన్నప్పుడు పెట్రోల్ బంక్ లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. ఈ సెమినార్ కు సభాధ్యక్షత వహించిన జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి ప్రసంగిస్తూ దేశంలోనే మెజార్టీ జనాభా కలిగిన బీసీలు అన్ని రంగాలలో ఎదిగినప్పుడే దేశం వేగంగా ప్రగతి సాధిస్తుందని జైపాల్ రెడ్డి తన వంతు కర్తవ్యంగా జీవితాంతం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. నమ్ముకున్న ప్రజలకు, నమ్మిన సిద్ధాంతాల కోసం ఎంతటికైనా ఎవరితోనైనా పోరాటం చేయగల మహోన్నత వ్యక్తిత్వం జైపాల్ రెడ్డి అని కొనియాడారు.

# సిమెంటు కంపెనీలలో ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలి

● సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్



**జగ్గయ్య పేట జూలై 29 (వార్తాప్రభ) :** పట్టణం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలం బుదవాడ గ్రామంలో అల్ట్రా టెక్ సిమెంటు కంపెనీలో ప్రమాదం జరిగి 16 మంది క్షతగాత్రులయ్యారు. వారిలో ఇప్పటికే 4 గురు మరణించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చొరవతో కంపెనీ నుండి 50 లక్షలు నష్ట పరిహారం మృతుల కుంటుంబాలకు అందించడం జరిగింది. ఇదే మండలంలో రాంకో కంపెనీలో ప్రమాదం జరిగి మూధవతు నాగులు మరణించగా, వారి కుటుంబానికి సరైన న్యాయం జరగలేదు. ఇప్పటికే కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకురావడం జరిగింది. రాంకో కంపెనీలో మృతి చెందిన మూధవతు నాగులు కుటుంబానికి కూడా రాంకో సిమెంట్ కంపెనీ యాజమాన్యం 50 లక్షల రూపాయలు మరియు ప్రభుత్వం నుండి 50లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ పార్టీ గా కోరుతున్నాము అన్నారు. పారిశ్రామిక మరియు కాలుష్యం నియంత్రణ అధికారుల పర్యవేక్షణ లోపం వలన కార్మికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ఆరోగ్యం మెరుగుపరచాల్సిన బాధ్యత అధికారులపై వున్నది. వెంటనే ప్రభుత్వం నుంచి 50లక్షల రూపాయలు నష్టపరిహారం బాధిత కుటుంబాలకు అందచేయాలని అవసరమైతే అన్ని రాజకీయ,కార్మిక పక్షాలతో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతున్నామని. అనంతరం మండల తహశీల్దార్ వారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైయఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, ఏఐవైయఫ్ జిల్లా నాయకులు లంకా గోవింద రాజులు,కురిసే మధు,సిపిఐ సీనియర్ నాయకులు బుట్టి రాయప్ప,సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు,ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు,సిపిఐ నాయకులు షేక్ మహ్మద్ అసదుల్లా,మాశెట్టి రమేష్,మెటికల శ్రీనివాసరావు,షేక్ జాని,బూదవాడ గ్రామస్తులు గుగులోతు బాలాజీ నాయక్,మూడావత్తు కృష్ణుడు,మూడావత్తు మోహన్,గంగుల బ్రహ్మం,గుగులోతు శంకర్,ఏఐటియుసి నాయకులు ఈమని సత్యనారాయణ, మస్తాన్,వెంకట నారాయణ, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# శుభ్ దిన్ క భోజన్ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన జక్కుల విజయ్ కుమార్ కి ఘన సన్మానం



**కలిదిండి,జూలై 29 (వార్తాప్రభ) :** శుబ్ దిన్ క బోజన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కలిదిండి మండలం,ఆరుతెగలపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అని శెట్టి శ్రీనివాస్ మొత్తం విద్యార్థులు సుమారు 460 మంది పిల్లలకు మంచి భోజనం పెట్టాలని డోనర్స్ ని అడగగా వరహపట్నం గ్రామానికి చెందిన కామినేని గోపాల్, కాళ్లపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ కనక లింగేశ్వరరావు, భుజబలపట్నం గ్రామానికి చెందిన ఎక్స్ ఆర్మీ జవాన్ జంగం డేవిడ్ రాజు,రాచపట్నం గ్రామానికి చెందిన జక్కుల విజయ్ కుమార్ ముందుకొచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగినది సీతనపల్లి గ్రామానికి చెందిన కట్ట వీర రాఘవులు ఎక్స్ ఎం పి టి సి తన ఆర్థిక సహాయంతో నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగినది. డోనర్స్ అందరిని కలిదిండి ఎంఈఓ ని స్కూలు డెవలప్మెంట్ కమిటీ సభ్యులను స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపక సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించడం జరిగినది.

# మత్తు పదార్థాల మహమ్మారీని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాలి : డిఎస్‌పి శ్రీకాంత్



**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** పోలీసులు మరియు ప్రజల పరస్పర సహకారంతో గుడివాడ పట్టణంలో మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టాలని డి.ఎస్.పి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గుడివాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్జీవోస్ హోమ్ లో పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం బీటెక్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఆటో డ్రైవర్ల పిల్లలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల నగదు ప్రోత్సాహకాలను డిఎస్పి శ్రీకాంత్ విద్యార్థులకు అందజేశారు. క్రమశిక్షణతో ఆటో నడుపుతూ కష్టపడి పిల్లలను చదివించుకుంటున్న ఆటో డ్రైవర్లను ప్రోత్సహించేందుకు నగదు పురస్కారాలను అందించడం జరిగిందని.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని దేశ ఉన్నతలో భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా డిఎస్పి శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సి.ఐ ఎల్ రమేష్, టూ టౌన్ సి.ఐ నాగ దుర్గారావు, ట్రాఫిక్ ఏ.ఎస్.ఐ రత్న రాజు మరియు పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాము విజయానికి పాటుపడిన నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుంది : టీడీపీ నేత తులసీబాబు

● దారం పుట్టిన రోజు వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తులసీబాబు..





**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకులు, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ దారం నరసింహారావు పుట్టిన రోజు వేడుకలను సోమవారం బి.సీ. సంఘాలు మరియు ఆత్మీయుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. స్థానిక చింతల కాలువ సమీపంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడుతూ బి.సీ.ల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెంట అడుగులో అడుగు వేస్తామన్నారు. ఎమ్మెల్యే కాకముందే రైతులు, అట్టడుగు వర్గాలు, నిరుపేదలు ముఖ్యంగా నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కారించారనీ కొనియాడారు. గుడివాడ నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించిన ఏకైక నేత రాము అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ నాయకులు తులసీబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాము విజయాన్ని కాంక్షిస్తూ నిర్విరామంగా కృషీ చేసిన నాయకులను ఎవరిని ఏనాడు విస్మరించమని.. వారందరికీ అన్ని వేళలలా అండగా ఉంటామనీ స్పష్టం చేశారు. అనంతరం నాయకులు తులసీబాబు, నరసింహారావు లను అభిమానులు గజమాలతో సత్కరించారు. టీడీపీ బి.సీ. సెల్ రాష్ట్ర కార్యదర్శి లోయ శివాజీ, పార్టీ నాయకులు కొలుసు రాజా, కర్నాటి రాంబాబు, దోసపాటి హరిప్రసాద్, యక్కలి మణిదీప్, మూడెడ్ల శ్రీధర్, రమణకుమార్, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ శంభంగి రంగారావు, గులిపల్లి ప్రభాకరరావు, వంగపండు బ్రహ్మజీ, వంగపండు దుర్గారావు, తెన్నేటి పాణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, ర్యాగింగ్ నేరాలపై ఇంజనీరింగ్ కాలేజీ లో అవగాహన సదస్సు



**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ వారీ ఉత్తర్వుల ప్రకారం ఈనెల 27వ తేదీ (శనివారం) న ది చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, గుడివాడ శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు వి.కె.ఆర్ & వి.ఎన్.బి. వి.కె.జీ ఇంజనీరింగ్ కాలేజీ నందు మత్తు పదార్థాల వాడకం మరియు ర్యాగింగ్ మీద న్యాయసేవా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి మాఫీయాలు కేవలం కళాశాలల విద్యార్థులే లక్ష్యంగా వారి కార్యకలాపాలను విస్తరిస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, దీని వలన జ్ఞాపకశక్తి నశించడంతో పాటు విచక్షణ శక్తి కోల్పోతారన్నారు. ముఖ్యంగా ఆకుటుంబాలు సైతం విచ్చిన్నం అవుతున్నాయనీ, విద్యార్థుల నిండు నూరేళ్ళ జీవితం పాడవుతుందని, అలాగే ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని, ఇలాంటి రాక్షస క్రీడకు విద్యార్థులు దూరంగా ఉండాలనీ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డిఎస్పి శ్రీకాంత్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అజయ్‌బాబు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. నాగు మరియు ఇతర న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నోట్ బుక్స్, పెన్స్, మొక్కలను అందజేసిన శ్రీరాం సాయి ప్రసాద్



**వత్సవాయి ,జూలై 29 (వార్తాప్రభ) :** మండలం, ఇందుగుపల్లి గ్రామానికి చెందిన నాయిని వెంకటపతి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు నాయిని నరసింహారావు గ్రామంలో మండల పరిషత్ స్కూల్ లొ పిల్లలకు నోట్ బుక్స్, పెన్స్, 150 పూల మొక్కలను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం స్కూల్లో తమ చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొల కృష్ణారావు, ఎంపీటీసీ చావా నాగేశ్వరరావు , నాయిని నరసింహారావు, తెలకుంట్ల శ్రీను, చావా శంకర్రావు, మొల లక్ష్మయ్య, మొల నరసింహారావు, ప్రధానోపాధ్యాయులు పూర్ణయ్య గారు, మరియు తదితరులు పాల్గొన్నారు.



గత కొన్ని రోజులుగా లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల్లో జరుగుతున్న ఉచిత కంటి పరీక్షల శిబిరాల కొనసాగింపులో భాగంగా, శనివారం పట్టణంలోని గరల్స్ హైస్కూల్ లో కంటి పరీక్షలు నిర్వహిండం జరిగిందిని క్లబ్ అధ్యక్షులు ఉప్పలపాటి సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న అనేక మంది విద్యార్థినీలను గుర్తించి, వారికి లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళతో పాటు శస్త్ర చికిత్సలు కూడ ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి శంకర్, నవతా సతీష్, డి. శ్రీమన్నారాయణ, ట్రెజరర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :



మైలవరం నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా రెండోసారి ఘన విజయం సాధించిన వసంత వెంకట కృష్ణప్రసాద్ ని మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మైలవరం ప్రెస్ క్లబ్ సభ్యులు,ఏపిఏంపీఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి చైతన్య సోమవారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

-మైలవరం,జూలై 29 (వార్తాప్రభ) :



ఎల్‌సి ఆఫ్ ప్రగతి వారి ఆధ్వర్యంలో జిల్లా రీజియన్ సెక్రటరీ, క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్ మల్లంపల్లి వెంకట్రావు తండ్రి మల్లంపల్లి పిచ్చయ్య వర్ధంతి సందర్భంగా గుడివాడ పాటిమీద కరుణా పీఠం లో మధ్యాహ్నం పౌష్టికాహారం లో భాగంగా బ్రెడ్, బిస్కట్లు మరియు ఆపిల్స్ అందజేస్తున్న దృశ్యం.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, మల్లంపల్లి వెంకట్రావు మరియు మహంకాళీ వీర శేఖర్ తదితరులు హాజయ్యారు..

-గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :


# లింకు డాక్యుమెంటు ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామ కాపురస్తులు గొర్రెల రామారావు కుమారుడు వీర రమేష్ కు చెందిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు పోయినవి. యలమర్రు గ్రామ రీ సర్వే నెంబర్ 527/11 లోని 216 చదరపు గజాల స్థలంలో ఇంటితో సహా కలిగి ఉన్న 1216/2017 దస్తావేజుకు చెందిన 60 /1987 ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం యలమర్రు నుండి పెదపారుపూడి తీసుకు వెళుతుండగా పెదపారుపూడి సమీపంలో జారిపడిపోయినవి. పరిసర ప్రాంతాల్లో వెతికిన కనిపించలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది సెల్ నెంబర్కు సమాచారం అందించగలరు.

సెల్ నెంబర్ : 99480 42289



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188